ప్రజాశక్తి

సోమవారం 26 జూన్ 2023 | 8 పేజీలు

ఎన్‌టిఆర్ | కృష్ణా

నిలిచిపోయిన నిధులు

- నిరుపయోగంగా మారిన సామాజిక వన విభాగం
- నిర్వీర్యమైన నర్సరీలు
- ఎన్టీఆర్ జిల్లాలో ఐదు ప్రాంతాల్లో మొక్కల పెంపకం
- గతేడాదిలో కేవలం 16 కిమీ పరిమితమైన ప్లాంటేషన్

ప్రజాశక్తి-విజయవాడప్రతినిధి

వర్షా కాలంలో విరివిగా సాగే ప్లాంటేషన్ మూలన పడింది. అటవీ శాఖలో కీలకమైన సామాజిక వన విభాగం(సోషల్ ఫారెస్ట్) నిర్వీర్యం అయ్యింది. గత మూడేళ్లుగా ప్రభుత్వం నిధులు కేటాయించక పోవడంతో మొక్కలు పెంచడం, పంపిణీ చేయడం వంటి కార్యకలాపాలు నిలచిపోయాయి. దీంతో ఈ విభాగం ఉత్సవ విగ్రహంలా మారిపోయింది. లక్షలాది మొక్కలను పెంచి ప్రభుత్వ విభాగాల కార్యాలయాలు, పాఠశాలలకు పంపిణీ చేయాల్సి ఉండగా గతేడాదిలో ఎన్టీఆర్ జిల్లా వ్యాప్తంగా కేవలం 16 కిమీ మేర మాత్రమే మొక్కలు నాటారంటే ఏ మేరకు మొక్కల పెంపకం జరుగుతుందో అర్థమవుతోంది. అది కూడా విస్సన్నపేట, పరిటాల, జగ్గయ్యపేట రోడ్ల పక్కన మాత్రమే ప్లాంటేషన్ చేశారు.

పచ్చదనం పెంచడం ప్రధాన బాధ్యత

మొక్కలు పెంచడం, వాటిని ఉచితంగా పంపిణీ చేయడం, వివిధ ప్రాంతాల్లో నాటించడం, వాటి ద్వారా వాయు కాలుష్యాన్ని నివారించడం, తద్వారా పర్యావరణాన్ని సంరక్షించడం అటవీ శాఖ పరిధిలోని సామాజిక వన విభాగం ప్రధాన లక్ష్యాలు. అందుకోసం నర్సరీలు ఏర్పాటు చేయడం, వాటిల్ల విత్తనాలు చల్లడం, పెరిగిన మొక్కలకు సైజులు వారీగా ప్రత్యేకంగా బ్యాగ్‌లు ఏర్పాటు చేసి వాటిల్లో ఉంచి నాటేంత వరకు సంరక్షించడం ప్రధాన కర్తవ్యం.

ఎండిపోయిన నర్సరీలు

దీని కోసం ఉమ్మడి కృష్ణాజిల్లాలో సుమారు 16 నుంచి 20 వరకు నర్సరీలు ఉండేవి. విభజన అనంతరం ఎన్టీఆర్ జిల్లాలో వీటి సంఖ్య తగ్గాయి. కేవలం 5మాత్రమే మిగిలాయి. షేర్ మొహమ్మద్ పేట(ఎస్ఎంపేట), నందిగామ, పరిటాల, ఇబ్రహీంపట్నం, వస్సన్నపేటలో సామాజిక వన విభాగానికి సంబంధించిన నర్సరీలు ఉన్నాయి. ఇవన్నీ ప్రభుత్వ నర్సరీలే. ఒక్కో దానిలో 2లక్షల మొక్కలను పెంచే సామర్థ్యం ఉన్నాయి. విత్తనాలు చల్లిన నాటి నుంచి మొక్కలు నాటేంత కాలం వరకు వీటి సంరక్షణ నిమిత్తం రూ. 8 లక్షల నుంచి రూ. 20 వరకు ఖర్చు అవుతుంది. ఇది ప్లాంట్ సైజులను బట్టి ఉంటుంది. ఆ మేరకు గతంలో నిధులు కేటాయించే వారు. సుమారు రూ.20లక్షల నుంచి రూ. 50లక్షల వరకు విడుదల చేసేవారు. నిధుల కొరత వెంటాడుతోంది. దీంతో నర్సరీలు నేడు మోడు బారిపోయాయి. అంతేకాకుండా విజయవాడ స్క్రూబ్రిడ్జి వద్ద ఉన్న నర్సరీని కూడా తొలగించేశారు.

రాని కోర్టు భవనం మొక్కల బిల్లు

ఎన్టీఆర్ జిల్లాలో సామాజిక వన విభాగం కింద మొక్కలు పెంపకం నిలచిపోవడంతో విజయవాడ నూతన కోర్టు భవనం ప్రారంభానికి మొక్కలు వెతుక్కోవాల్సిన దుస్థితి అటవీ శాఖకు నెలకొంది. చివరికి సిఆర్‌డిఏ నుంచి సామాజిక వన విభాగం అధికారులు కొనుగోలు చేసి రెండు మహాగని, మరో రెండు కదంబ మొత్తం నాలుగు మొక్కలు తెప్పించారు. వీటిని నాటి భారత ప్రధాన న్యాయమూర్తి ఎన్వీ రమణ, సిఎం జగన్‌మోహన్ రెడ్డి, హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి వీటిని నాటారు. వీటి కోసం రూ. 15వేల ఖర్చు పెట్టారు. ఆ బిల్లు కూడా ఇంత వరకు చెల్లించలేదని అధికారులు చెబుతున్నారు.

ఐఎఎస్ అధికారుల మొక్కల కోసం వేట

2022వ బ్యాచ్‌కి చెందిన 17 మంది ఐఎఎస్ అధికారులు రెండు రోజుల క్రితం సిఎం జగన్‌ను కలిశారు. త్వరలో వీరు ప్రభుత్వ కార్యక్రమాల్లో పాల్గొననున్నారు. అందుకోసం అవసరమైన మొక్కలు కోసం వెతుక్కోవలసిన దుస్థితి నెలకొంది. అంటే కనీసం (మిగతా 6లో)

ఒలంపిక్ జ్యోతితో రమణరావు, జ్యోతిసురేఖ

విజయవాడ ఖ్యాతిని పెంచాలి

- అర్జున అవార్డు గ్రహీతలు రమణరావు, జ్యోతిసురేఖ
- ఉత్సాహంగా ఒలింపిక్ రన్

ప్రజాశక్తి-ఎడ్యుకేషన్: అంతర్జాతీయ క్రీడా వేదికలపై రాణించి విజయవాడ ఖ్యాతిని నలు దిశలా చాటాలని అర్జున, ద్రోణాచార్య అవార్డుల గ్రహీత, అంతర్జాతీయ వాలీబాల్ క్రీడాకారుడు ఎ.రమణరావు నేటి తరం క్రీడాకారులకు సూచించారు. అంతర్జాతీయ ఒలింపిక్ దినోత్సవం పురస్కరించుకొని ఒలింపిక్ వారోత్సవాల్లో భాగంగా ఉమ్మడి కృష్ణాజిల్లా ఒలింపిక్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఒలింపిక్ రన్‌ను అర్జున అవార్డు గ్రహీత, అర్చరీ స్టార్ వెన్నం జ్యోతిసురేఖతో కలిసి రమణరావు జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా రమణరావు మాట్లాడుతూ విజయవాడలో రన్ నిర్వహించడం సంతోషంగా ఉందన్నారు. ఒలింపిక్ సంఘంలో విభేదాలు తొలగిపోయి నూతనంగా ఎన్నికైన సంఘం ఈ రన్‌ను నిర్వహించడం అభినందనీయమన్నారు. ఎన్నో దశాబ్దాలుగా విజయవాడ క్రీడా రాజధానిగా కొనసాగుతూ ఉందన్నారు. ఎంతో మంది క్రీడాకారులు అంతర్జాతీయ స్థాయిలో పథకాలు సాధించినట్లు గుర్తు చేశారు. అర్చరీ స్టార్ జ్యోతిసురేఖ మాట్లాడుతూ కష్టపడితే విజయం సాధ్యమవుతుందన్నారు. అందుబాటులో ఉన్న వనరులను సద్వినియోగం చేసుకుని విజయవాడకు మరిన్ని ప్రపంచ పథకాలు అందించేందుకు కృషి చేయాలని క్రీడాకారులకు సూచించారు.

విజయవాడ ఇందిరాగాంధీ మున్సిపల్ కార్పొరేషన్ స్టేడియం నుంచి ప్రారంభమైన రన్ డివి మేనర్, సిద్ధార్థ జంక్షన్, శిఖామణి సెంటర్ నుంచి తిరిగి స్టేడియంకు చేరుకుంది. తైక్వాండో, బాక్సింగ్, అథ్లెటిక్స్, (మిగతా 6లో)

నివాళులర్పిస్తున్న సిపిఎం నాయకులు

మర్సకట్లకు కన్నీటి వీడ్కోలు

అంతిమయాత్రలో పెద్దఎత్తున పాల్గొన్న నాయకులు, కార్యకర్తలు

ప్రజాశక్తి-తిరువూరు

సిపిఎం జిల్లా మాజీ కార్యదర్శివర్గ సభ్యులు, మాజీ జెడ్పీటీసీ సభ్యులు, సీనియర్ నేత మర్సకట్ల ప్రభాకరరావు భౌతికకాయానికి ఆదివారం అంత్యక్రియలు కన్నీటివీడ్కోలు మధ్య జరిగాయి. ఈనెల ఏడోతేదీన జరిగిన రోడ్డుప్రమాదంలో తీవ్ర గాయాలై ఆసుపత్రిలో చికిత్సపొందుతూ ఆయన ఆదివారం తెల్లవారుజామున 3.30 గంటలకు తుది శ్వాస విడిచిన విషయం తెలిసిందే. గుంటూరు జిల్లా మంగళగిరి ఎన్ఆర్ఐలో ఆసుపత్రి నుంచి భౌతిక కాయాన్ని తిరువూరుకు తీసుకు వచ్చారు.ప్రభాకరరావు అంతిమయాత్ర అశేష జనబాహుళ్యం నడుమ ఆదివారం రాత్రి జరిగింది. స్థానిక సుందరయ్య కాలనీ నుంచి బైపాస్‌రోడ్డు సమీపంలోని శ్మశాన వాటిక వద్దకు కొనసాగింది. సిపిఎం నాయకులు, కార్యకర్తలు జోహార్లు అర్పిస్తూ తమ నాయకుడికి కడసారి వీడ్కోలు పలికారు. ప్రభాకరరావు పేదల పక్షపాతని, విద్యార్థి దశ నుండి అణగారిన వర్గాల ప్రజల అభ్యున్నతి కోసం కడవరకు పనిచేసిన పోరాట యోధుడని పలువురు పేర్కొన్నారు.

పలువురు ప్రముఖుల నివాళి

మర్సకట్ల ప్రభాకరరావు మృతికి సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు సిహెచ్. బాబూరావు, రాష్ట్ర కమిటీ సభ్యులు బి.ఆర్.తులసీరావు, ఎన్‌టిఆర్ జిల్లా కార్యదర్శి డి.వి.కృష్ణ, కృష్ణాజిల్లా కార్యదర్శి వై.నరసింహారావు, ఎన్‌టిఆర్ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మేకల నాగేంద్రప్రసాద్, ఎపి గిరిజన సంఘం రాష్ట్ర (మిగతా 6లో)

ఖరీఫ్ పంటల సాగుకు కార్యాచరణ

- సమృద్ధిగా విత్తనాలు, ఎరువులు
- సాగుపై రైతులకు అవగాహనకు 125 గ్రామాల్లో పొలంబడి
- ప్రజాశక్తి ఇంటర్వ్యూలో జిల్లా వ్యవసాయాధికారి ఎన్.పద్మావతి

ప్రజాశక్తి-కృష్ణాప్రతినిధి

ఖరీఫ్‌లో వ్యవసాయ పంటల సాగుకు అనుగుణంగా వ్యవసాయశాఖ కార్యాచరణ ప్రణాళికను రూపొందించిందని జిల్లా వ్యవసాయాధికారి (డిఎఒ) ఎన్.పద్మావతి తెలిపారు. ప్రస్తుత ఖరీఫ్ సీజన్‌లో సాగుకు అవసరమైన విత్తనాలు, ఎరువులు రైతులకు అందుబాటులో ఉన్నాయని చెప్పారు. జులై ఒకటో తేదీ నుంచి పంటల సాగుకు సంబంధించిన ఈ క్రాఫ్ నమోదు కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఖరీఫ్ సాగు కార్యాచరణకు జిల్లా వ్యవసాయశాఖ తీసుకుంటున్న చర్యలను ప్రజాశక్తికి ఇచ్చిన ప్రత్యేక ఇంటర్వ్యూలో ఆమె వివరించారు.

ప్రశ్న: విత్తనాలు ఎరువులు అందుబాటులో ఉన్నాయా?

జవాబు: 2023-24 ఖరీఫ్ సీజన్‌లో జిల్లాలో మొత్తం 4,47,850 ఎకరాల్లో వివిధ రకాల పంటలు సాగు చేస్తారని అంచనా. అత్యధకంగా వరి 4, 27,690 ఎకరాల్లో, మొక్కజొన్న 425, కందులు 50, పెసలు 27.50, మినుములు 1,937, వేరుశనగ 2,020, పత్తి 912.5 , మిర్చి 60, చెరకు 18,640 పసుపు 5,390 ఎకరాల్లో సాగు చేస్తారు. జిల్లాలో ఎక్కువ విస్తీర్ణంలో సాగవుతున్న వరి పంటకు సంబంధించి గత పంటనే విత్తనంగా వినియోగిస్తారు. మార్కెట్‌లోనూ అందుబాటులో ఉంటాయి. ఎంటియు 1061, బిపిటి 5204 రకం విత్తనాలు 6, 690 క్వింటాళ్ల రైతు భరోసా కేంద్రాలలో రైతులకు అందుబాటులో ఉంచాం. కిలోకి రూ. 5 రాయితీపై అందిస్తున్నాం. 150 క్వింటాళ్ళ మినుము, పెసర విత్తనాలు సబ్సీడీపై అందించేందకు సిద్ధం చేశాం.

ప్రశ్న: సాగుకు ఏ రకం వరి వంగడాలను సిఫార్సు చేస్తున్నారు?

జ: కొన్ని రకాల వరి వంగడాలకు సంబంధించిన ధాన్యం మరపట్టే సమయంలో నూక, ముక్క ఎక్కువగా వస్తోంది. ఆ వంగడాలను సాగు చేయవద్దని రైతులకు అవగాహన కల్పిస్తున్నాం. ఎంటియు 1061, 7029, 1140, 1172, 1121, 1313, సూపర్‌ఫైన్ రకాల్లో బిపిటి 5204, 2782, 2592, ఎంటియు 1224, 1232, 1262, 1190 రకాలను సాగుకు సిఫార్సు చేస్తున్నాం. సిఫార్సు చేసిన వంగడాలు సాగు చేసినప్పుడు మాత్రమే మిల్లర్ల నుంచి ప్రభుత్వం నిర్ణయించిన మద్దతు ధర రైతులకు అందుతుంది.

ప్రశ్న: ఎరువుల నిల్వలు తగినన్ని ఉన్నాయా?

జ: ఉన్నాయి. ఈ ఖరీఫ్ సీజన్‌లో 80,638 టన్నుల రసాయన ఎరువులు (మిగతా 6లో)

ఉరేసుకుని వ్యక్తి ఆత్మహత్య

ప్రజాశక్తి-జగ్గయ్యపేట : చిల్లకల్లు పోలీస్ స్టేషన్ పరిధిలోని షేర్ మహమ్మద్ పేట మోడల్ కాలనీలో శనివారం రాత్రి వ్యక్తి ఉరివేసుకొని మతి చెందాడు. పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం షేర్ మొహమ్మద్ పేట మోడల్ కాలనీకి చెందిన కోపెల్లి వెంకటేశ్వర్లు (38) ముక్త్యాల గ్రామ సమీపంలో ఒక కెమికల్ ఫ్యాక్టరీలో పనిచేస్తున్నాడు. ఆదివారం రాత్రి భార్య భర్తల మధ్య చిన్న గొడవతో మనస్థాపం చెందిన వెంకటేశ్వర్లు ఇంట్లో ఉరి వేసుకొని మతి చెందాడు. మతునికి భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. ఎస్సై బి.వి.రామారావు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం జగ్గయ్యపేట ప్రభుత్వ హాస్పిటల్ కు మతదేహాన్ని తరలించారు. మతుని తండ్రి నాగేశ్వరరావు ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

రాయితీపై ట్రాక్టర్లు అందజేత

ప్రజాశక్తి- నందిగామ : నందిగామ పట్టణంలోని ట్రాక్టర్ షో రూమ్‌లో విజయవాడ పార్లమెంట్ సభ్యులు కేశినేని శ్రీనివాస్ (నాని) ఆదేశాల మేరకు మాజీ జెడ్పిటిసి వాసిరెడ్డి ప్రసాద్, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు దాసరి ఏసుప్రభు, తెలుగు రైతు అధికార ప్రతినిధి అమ్మినేని జ్వాలా ప్రసాద్ లు తుర్లపాడు గ్రామానికి చెందిన రైతులకు భారీ రాయితీతో కూడిన ట్రాక్టర్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు దాసరి చిన్న ప్రభు ,ఆవుల నరేష్ ,అవుల బాలయ్య, పోపూరి నవీన్, పొల్ల పాపారావు, కొలకలూరి స్వామి, వేల్పుల పూర్ణచంద్రరావు, పరంశెట్టి శీను తదితరులు పాల్గొన్నారు

నూతన వేతన ఒప్పందం చేయాలని వినతి

ప్రజాశక్తి-ఇబ్రహీంపట్నం : కొండపల్లి ఐఓసిఎల్ గ్యాస్ కాంట్రాక్టు వర్కర్స్‌కి వేతన ఒప్పందం గడువు ముగిసి సంవత్సరం గడుస్తున్నా నేటికి ఐఓసిఎల్ ఎల్పీజీ ప్లాంట్ యాజమాన్యం వేతన ఒప్పందం చేయకపోవడం తగదని మండల సిఐటియు మండల కార్యదర్శి యం మహేష్ ప్రకటనలో అన్నారు. ఈ సందర్భంగా మహేష్ మాట్లాడుతూ ఐఓసిఎల్ ఎల్పీజీ ప్లాంట్‌లో తెలుగు రాష్ట్రాల్లోని అన్ని ప్లాంట్‌ల్లో పూర్తి అయిన కొండపల్లి ఐఓసిఎల్ గ్యాస్ ప్లాంట్‌లో నేటికి ఒప్పందం చేయకపోవడం, ఎస్సీ ఎస్టీ బీసీ కాంట్రాక్టు వర్కర్స్‌కి తీవ్ర అన్యాయం చేయటం తప్ప మరొకటి కాదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కొండపల్లి ఐఓసిఎల్ గ్యాస్ కాంట్రాక్టు వర్కర్స్‌యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో డిప్యూటీ లేబర్ కమిషనర్ సెంట్రల్ డి శ్రీనివాసులకు నూతన వేతన ఒప్పందం చేయాలని చార్ట్ ఆఫ్ డిమాండ్స్‌తో కూడిన వినతి పత్రం అందజేశారు. తక్షణమే యాజమాన్యం కాంట్రాక్టర్‌తో కార్మికులతో చర్చలు జరిపి వేతన ఒప్పందం చేయాలని లేని పక్షంలో ఆందోళన ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

వినతిపత్రం అందజేస్తున్న సిఐటియు నాయకులు

ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన

ప్రజాశక్తి- మైలవరం : కేశినేని ఫౌండేషన్ మేనేజింగ్ ట్రస్టీ కేసినేని శివనాథ్ చిన్ని ఆధ్వర్యంలో ఆదివారం స్థానిక సీఎంఆర్ ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన ఉచిత మెగా వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. నియోజకవర్గంలోని మైలవరం రెడ్డిగూడెం జి కొండూరు ఇబ్రహీంపట్నం మండలాల నుండి 1500 మంది పైగా ఉచిత పరీక్షలు చేయించుకున్నారు అవసరమైన వారికి మందులు ఉచితంగా అందజేశారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వర మాట్లాడుతూ విజయవాడ పార్లమెంట్ పరిధిలోని అన్ని నియోజకవర్గాల్లో ఉచిత మెడికల్ క్యాంపులు నిర్వహించడం అభినందనీయమన్నారు. కేశినేని శివనాద్ (చిన్ని) మాట్లాడుతూ అధికారంలో ఉన్న లేకపోయినా పేదలకు విస్తతంగా వైద్యం అందించడమే కేసినేని ఫౌండేషన్ లక్ష్య మన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

ఏసు సంస్మరణ సభ

ప్రజాశక్తి-విజయవాడ: నూతన ప్రజాస్వామిక వ్యవస్థ ఏర్పాటు దశలోనే కుల వ్యవస్థ రూపుమాపగలమని విశ్వసించిన నాయకులు కుక్కల ఏసు అని సిపిఐ (ఎంఎల్) కేంద్ర నాయకులు గుర్రం విజయ్‌కుమార్ పేర్కొన్నారు. ఒపిడిఆర్ ఉభయ తెలుగు రాష్ట్రాల అధ్యక్షులు కుక్కల ఏసు సంస్మరణ సభ బాలోత్సవ్ భవన్‌లో ఆదివారం జరిగింది. దీనికి ఒపిడిఆర్ ఉభయ రాష్ట్రాల ప్రధాన కార్యదర్శి వి హనుమంతరావు అధ్యక్షత వహించగా విజయ్‌కుమార్ మాట్లాడుతూ నేడు కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కాలంలో మతోన్మాదం, కార్పొరేటీకరణ నానాటికీ పెరిగిపోతోందని, వీటికి వ్యతిరేకంగా పోరాడటమే ఏసుకు అర్పించే నిజమైన నివాళి అని అన్నారు. సిపిఎం రాష్ట్ర నాయకులు ఆంధ్ర

సంస్మరణ సభలో మాట్లాడుతున్న మాల్యాద్రి

మాల్యాద్రి మాట్లాడుతూ దళిత, పేద ప్రజల సమస్యలపై ఏసుతో కలిసి ఉమ్మడిగా అనేక సందర్భాల్లో పని చేశామని గుర్తు చేసుకున్నారు. ప్రజాసమస్యలపైనిరంతరం కృషి చేశారన్నారు. ఒక ఉద్యమ కారుడుగా దళితుల సమస్యలపై రాజీలేని పోరాటం చేశారన్నారు. ఈ కార్యక్రమంలో బుట్టి రాయప్ప, యు.వీరబాబు, పి.విజయ తదితరులు పాల్గొన్నారు.

నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకారం

ప్రజాశక్తి - మైలవరం : 316డి లైన్స్ క్లబ్ ఆఫ్ మైలవరం నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకార కార్యక్రమం శనివారం రాత్రి స్థానిక ఎస్వీఎస్ కళ్యాణమండపంలో ఘనంగా జరిగింది. అధ్యక్షులుగా జాస్తి వెంకటేశ్వరరావు, సెక్రటరీగా చలవాది గుప్తా హరీష్ కుమార్, ట్రెజరర్ గా తిమ్మిన దినేష్ బాబులచేత ఎలెక్ట్ గవర్నర్ శంకర్ గుప్తా ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన డిస్ట్రిక్ట్ గవర్నర్ దామెర్ల శ్రీ శాంతి మాట్లాడుతూ అందరూ కలసికట్టుగా సర్వీస్ చేస్తేనే లయనిజానికి మంచి పేరు వస్తుందన్నారు. ఈకార్యక్రమంలో మల్టిపుల్ చైర్మన్ ఎస్ వి ఎన్ నివత రావు మాట్లాడుతూ తిరువూరు, నూజివీడు లలో డయాలసిస్ కేంద్రాలు ఏర్పాటు చేసి ఎంతోమంది కిడ్నీ వ్యాధి రోగులకు ఉచితంగా సేవలు అందిస్తున్నా మన్నారు. త్వరలో మైలవరంలో కూడా డయాలసిస్ కేంద్రాన్ని ఏర్పాటు చేస్తున్నామన్నారు. ముల్పురి ఉపేంద్ర, వైస్ గవర్నర్లు గద్దె శేషగిరి వివిపిఎస్ ఆంజనేయులు లయన్స్ సభ్యులు పాల్గొన్నారు.

నిందితుడిని శిక్షించాలి : ఐద్వా

ప్రజాశక్తి-వన్‌టౌన్: కుటుంబ కలహాల పేరుతో అత్తను అతి కిరాతకంగా హత్యచేసిన అల్లుడిని కఠినంగా శిక్షించాలని ఐద్వా పశ్చిమ సిటీ అధ్యక్ష, కార్యదర్శులు కుండనాల శేషమణి, గాదె ఆదిలక్ష్మి, నాయకురాలు స్వప్నలు ఆదివారం ఓ ప్రకటనలో తెలిపారు. వైఎస్ఆర్ కాలనీలో నివాసం వుంటున్న గోగుల నాగమణి తన కుమార్తె కుంభ లలిత, అల్లుడు కుంభ రాజేష్‌కు మధ్య గొడవల నేపథ్యంలో ఈనెల 24వ తేదీ చనుమోలు వెంకట్రావు ఫ్లైఓవర్‌పై మహిళ అని కూడా చూడకుండా అతి కిరాతకంగా హత్య చేయటం బాదాకరమన్నారు. ఇంతటి దారుణానికి పాల్పడిన అల్లుడిని కఠినంగా శిక్షించాలని ప్రభుత్వాన్ని కోరారు

ఆంజనేయులుకు పలువురు సంతాపం

ప్రజాశక్తి-వన్‌టౌన్: జర్నలిస్టు ఉద్యమనేత, ఐజేయూ స్టీరింగ్ కమిటీ సభ్యులు, ఏపీయూడబ్ల్యూజే గౌరవ సలహాదారులు అంబటి ఆంజనేయులు (78) కన్నుమూశారు. హద్రోగ సమస్యతో ఆయన గత మూడు రోజులుగా విజయవాడలోని ఓ ప్రైవేటు ఆస్పత్రిలో చికిత్స పొందుతూ ఆదివారం రాత్రి తుదిశ్వాస విడిచారు. ఆయన భార్య, ఇద్దరు కుమారులు ఉన్నారు. ఆంజనేయులు మతికి ఐజేయూ అధ్యక్షులు కె.శ్రీనివాస్ రెడ్డి, ఏపీయూడబ్ల్యూజే అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు ఐవీ సుబ్బారావు, చందు జనార్ధన్, ఏపీయూడబ్ల్యూజే విజయవాడ అర్బన్ యూనిట్ అధ్యక్ష, కార్యదర్శులు చావా రవి, కొండా రాజేశ్వరరావు, ఐజేయూ కౌన్సిల్ సభ్యులు ఎస్కే బాబు, సాంబశివరావు, స్వామ్నా అధ్యక్ష, కార్యదర్శులు నల్లి ధర్మారావు, సీహెచ్ రమణారెడ్డి, ఏపీయూడబ్ల్యూజే కౌన్సిల్ సభ్యులు దారం వెంకటేశ్వరరావు, దాసరి నాగరాజు, వసంత్, రఘు, రామారావు, ఎంవీ సుబ్బారావు, అజేయ్, మురళి, ఎపిడబ్ల్యుజెఎఫ్ విజయవాడ నగర అధ్యక్ష కార్యదర్శులు కలిమిశ్రీ, ఎంబి నాథన్, కృష్ణాజిల్లా అధ్యక్ష కార్యదర్శులు జె.వెంకటప్పయ్య, వై.శ్రీనివాస్ సంతాపం తెలిపారు.

సిమెంట్ రహదారుల నిర్మాణానికి శంకుస్థాపన

ప్రజాశక్తి మైలవరం : గ్రామీణ ప్రాంతాలు దేశానికి పట్టుకొమ్మలని గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక వసతుల కల్పనకు కషి చేస్తానని స్థానిక శాసనసభ్యులు వసంత కృష్ణ ప్రసాద్ అన్నారు మండలంలోని కన్నెమెర్ల తండాలో రూ 50 లక్షలతో సిమెంట్ రహదారుల నిర్మాణానికి ఆదివారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో సంక్షేమ అభివద్ధి సహకారం తీసుకునీ ఎన్నో పథకాలు అమలు చేస్తున్నామన్నారు అర్హతలు ఉన్న ఏ ఒక్కరు సంక్షేమ పథకాలకు దూరం కాకూడదని ఉద్దేశంతో జగనన్న సురక్షను అమలు చేస్తున్నట్లు తెలిపారు. అనంతరం చంద్రాల గ్రామంలో నూతనంగా నిర్మించిన సహకార సంఘం సొసైటీ నూతన భవనాన్ని కేడీసీసీబీ చైర్మన్ తన్నీరు నాగేశ్వరరావు తో కలిసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు పాల్గొన్నారు.

సహకార సంఘం సొసైటీ నూతన భవనాన్ని ప్రారంభిస్తున్న దృశ్యం

ఉచిత కంటి వైద్య శిబిరం

ప్రజాశక్తి-పెనుగంచిప్రోలు : స్థానిక ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం నందు శంకర్ నేత్రాలయం పెదకాకాని గుంటూరు, కేడీసీసీ బ్యాంక్ డైరెక్టర్, కొమ్మినేని.రవిశంకర్, జిల్లా అందత్వ నివారణ సంస్థ సంయుక్తంగా నిర్వహించిన ఢ ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ఆదివారం రాష్ట్ర ప్రభుత్వవిప్ సామినేని ఉదయభాను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కంటి సమస్యలు ఉన్న ప్రతి ఒక్కరూ ఇలాంటి ఉచిత మెగా వైద్య శిబిరాలను వినియోగించుకోవాలని, కంటి సమస్యతో బాధపడేవారికి అవసరమైతే ఆపరేషన్ చేయిస్తారని తెలిపారు. అనంతరం వైద్య శిబిరంలో ఆయన కూడా వైద్య పరీక్షలు చేయించుకున్నారు. ఈ కార్యక్రమంలో కేడీసీసీ బ్యాంక్ చైర్మన్ తన్నీరు నాగేశ్వరరావు,గ్రామ సర్పంచ్ వేల్పుల పద్మ కుమారి, జడ్పిటిసి వూట్ల నాగమణి,ఎంపీపీ మార్కపుడి గాంధీ పాల్గొన్నారు.

రంగా ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలి

ప్రజాశక్తి - రెడ్డిగూడెం : రెడ్డిగూడెం మండల కేంద్రం లో ఆదివారం దివంగత మాజీ ఎమ్మెల్యే వంగవీటి మోహనరంగా విగ్రహాన్ని ఆయన తనయుడు వంగవీటి రాధాకష్ణ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా డి శ్రీని వాసరావు అధ్యక్షతన జరిగిన బహిరంగ సభలో వంగవీటి రాధాకష్ణ మాట్లాడుతూ ప్రజలకు సేవ చేసే నాయకులను ప్రజలు ఎప్పుడూ గుర్తుంచుకుంటారనేదానికి ఈ కార్యక్రమే నిదర్శనం అని ఆయన అన్నారు. రంగా ఆశయాలను ముందుకు తీసుకెళ్లేందుకు ఆయన అభిమానులు రాబోయే రోజుల్లో మరింత ముందుకు రావాలని పిలుపు నిచ్చారు. గెలుపు ఓటమీ సహజం అనీ ప్రజలకు మంచి చేయటమే తమ కర్తవ్యం అన్నారు. ఈ కార్యక్రమంలో రామినేని వీరస్వామినాయుడు,అక్కల రామ్మోహనరావు, చేబ్రోలు రాజు, పూర్ణచంద్రరావు, సాంబయ్య,ఆకుల శ్రీనివాసరావు, అడపా శ్రీనివాసరావు,కె. కోటేశ్వరరావు, రంగా అభిమానులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రంగా యూత్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున అన్నదానం, ర్యాలీ, నిర్వహించారు.

గాయపడిన విలేకరిని ఆదుకోవాలి

ప్రజాశక్తి- నందిగామ : విధి నిర్వహణలో భాగంగా న్యూస్ కవర్ చేయడానికి వెళ్ళి కింద పడి చెయ్యి విరిగి గాయపడిన ఎన్ డి జి న్యూస్ రిపోర్టర్ షాబాన్ పాషా ను ఆదుకోవాలని ఏపీజేడబ్ల్యుజెఎఫ్ నాయకులు ఆకుల వెంకటనారాయణ కోరారు. శనివారం విలేకరి షాబాను పాషను యూనియన్ నాయకులు పరామర్శించారు. ఈ సందర్భంగా ఆకుల వెంకటనారాయణ మాట్లాడుతూ విలేకరి పాషను ప్రజా ప్రతినిధులు, అధికారులు నాయ కులు ఆదుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో భాగంగా ప్రజాశక్తి నందిగామ ఇన్ చార్జ్ శ్రీనివాసరావు పాల్గొన్నారు.

విశ్వబ్రాహ్మణ సంఘ సమావేశం

ప్రజాశక్తి- తిరువూరు : స్థానిక శ్రీవెంకటేశ్వరస్వామి దేవాల యం కళ్యాణ మండపంలో తిరువూరు నియోజక వర్గ విశ్వబ్రాహ్మణ సంఘ సమావేశం ఆదివారం జరిగింది. 50సం వత్సరాల వయస్సు కలిగిన ప్రతి విశ్వ బ్రాహ్మణకు వత్తి పరమైన పెన్షన్ ప్రభు త్వం మంజూరుచేయాలని సమావేశంలో తీర్మానం చేసినట్లు సంఘ అధ్యక్ష, కార్యదర్శులు చామర్తి రాంబాబు,పమ్మి బ్రహ్మాచారి తెలిపారు. ఈకార్యక్రమం లో తిరువూరు, గంపలగూడెం, ఎ.కొండూరు, విస్సన్నపేట మండలాల విశ్వ బ్రాహ్మణ సంఘ ప్రతినిధులు పాల్గొ న్నారు.

కాంట్రాక్ట్, అవుట్‌సోర్సింగ్ ఉద్యోగులను రెగ్యులర్ చేయాలి

ప్రజాశక్తి- కలక్టరేట్ (కృష్ణా) : ఎన్నికల ముందు ప్రస్తుత ముఖ్య మంత్రి జగన్ మోహన్ రెడ్డి ఇచ్చిన హామీ మేరకు రాష్ట్రంలో ఉన్న కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ ఉద్యోగులందరికీ రెగ్యులర్ చేయాలని లేదంటే రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమం తీవ్రతరం చేస్తామని కాంటాక్ట్ అవుట్సోర్సింగ్ ఉద్యోగుల జేపీసీ చైర్మన్ సిహెచ్ఎన్ దేవేంద్రరావు హెచ్చరించారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన హామీ మేరకు కాంట్రాక్ట్ ఔట్ సోర్సింగ్ ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేస్తూ రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపులో భాగంగా జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం స్థానిక సిఐటియు కార్యాలయంలో సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా దేవేంద్ర రావు మాట్లాడుతూ ప్రస్తుతం ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రతిపక్షంలో ఉండగా తాను అధికారంలోకి వస్తే కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ ఉద్యోగులందరిని రెగ్యులర్ చేస్తానని హామీ ఇచ్చారని కానీ ప్రస్తుతం 2014 జూన్ నాటికి ఐదు సంవత్సరాలు పూర్తి చేసిన వారిని మాత్రమే రెగ్యులర్ చేస్తామని చెప్పడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు. ఆరోజు ఇచ్చిన హామీ ఏమిటి నేడు చేస్తున్నది ఏమిటి అని ప్రశ్నించారు. ఇచ్చిన హామీ మేరకు ఎటువంటి షరతులు లేకుండా కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ ఉద్యోగులందరినీ రెగ్యులర్ చేయాలని లేదంటే రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమ చేపడ తామని హెచ్చరించారు. కో చైర్మన్ మాదాల వెంకటేశ్వరరావు మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 2. 80 లక్షల మంది కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ ఉద్యోగులు ఐక్యంగా ఉండి తమ హక్కులను సాధించేందుకు ఉద్యమ కార్యాచరణను ఐక్యంగా ముందుకు తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. నగర కార్యదర్శి టి చంద్రపాల్ మాట్లాడుతూ సమాన పనికి సమాన వేతనం చెల్లించాలని, ఎటువంటి షరతులు లేకుండా కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ ఉద్యోగు లందరికీ న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఎన్ హెచ్ ఎం జిల్లా జెఏసి అధ్యక్షుడు సిహెచ్ ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ ఒకే క్యాడర్లో పనిచేసే ఉద్యోగులందరికీ ఒకే వేతనం చెల్లించేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. హెచ్ ఆర్ పాలసీ అమలు చేయాలని, ఇచ్చిన హామీ అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సదస్సులో ఎన్ హెచ్ ఎం స్టాఫ్ నర్స్ అసోసియేషన్ జిల్లా కార్యదర్శి ఎస్ నాగలక్ష్మి, కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ ఉద్యోగుల సంఘం జిల్లా నాయకురాలు సౌమ్య రేఖ, పలువురు కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

జేపీసీ చైర్మన్ సిహెచ్ఎన్ దేవేంద్రరావు

నేలకొరిగిన చెట్లు

వర్షానికి నేలకొరిగిన చెట్లు

ప్రజాశక్తి - మొవ్వ : మొవ్వ మండలంలో శనివారం రాత్రి విస్తతంగా వీచిన ఈదురు గాలులుతోపాటు విస్తారంగా కురిసిన వర్షంతో విద్యుత్ సరపరాకు అంతరాయం కలగడంతోపాటు చెట్లు నేలకొరిగాయి. సబ్స్టేషన్ పరిధిలోని పలు గ్రామాలలో కరెంట్ పోయింది. దీనితో పాటు పలు ప్రాంతాలలో చెట్లు 33 కెవి లైన్ పై పడటంతో గంటల తరబడి కరెంటుకు అంతరాయం ఏర్పడింది. తాత్కాలికంగా సిబ్బంది చల్లపల్లి వైపు నుంచి లైన్ కలిపి కరెంటు సరఫరా పునరుద్ధరించారు. దాదాపు 10 గంటలపాటు గ్రామీణప్రాంతాలలో కరెంటుకు విఘాతం ఏర్పడింది. కారకంపాడు, అయ్యంకి యద్దనపూడి, కూచిపూడి తదితర ప్రాంతాలలో ఈ సమస్య కొనసాగింది. మొవ్వ మండలానికి ఇన్చార్జిగా కొనసా గుతున్న ఏడిఏ (పామర్రు) సుందరరావు పర్యవేక్షణలో కూచిపూడి గ్రూపు ఎల్ ఐ శ్రీహరితో పాటు సంబంధిత లైన్మెన్లు, సిబ్బంది చర్యలు చేపట్టి విద్యుత్తు్ను ఆదివారం మధ్యాహ్నంకు పూర్తిస్థాయిలో పునరుద్ధరించారు.

ఎఎస్ఐకు సత్కారం

ప్రజాశక్తి-కోడూరు : కోడూరు పోలీస్ స్టేషన్లో ఏఎస్ఐగా బాధ్యతలు నిర్వహిస్తున్న ఆంజనేయులను స్థానిక కోడూరు పోలీస్ స్టేషన్ వద్ద అవనిగడ్డ డి.ఎస్.పి మురళీధర్ ఆత్మీయంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆరు పదుల వయసులో కూడా ఎంతటి బాధ్యతను అప్పజెప్పిన తక్షణమే ఆ బాధ్యత నిర్వహించి, విధులు పట్ల ఎంతో అంకితభావంతో పనిచేస్తూ ఉంటారని కొనియాడారు. ఈ సందర్భంగా ఆంజనేయులను బొకేను అందించి శాలువాతో సత్కరించారు. 2019 నుండి కోడూరు పోలీస్ స్టేషన్లో ఏఎస్ఐగా ఆంజనేయులు బాధ్యతలు నిర్వహిస్తున్నారు. అనేక సేవా కార్యక్రమాల్లో పాల్గొంటున్న కూడా ఎక్కడ ఎటువంటి ప్రచారం చేసుకోకుండా, తనవంతుగా స్వచ్ఛంద సేవా కార్యక్రమాలో పాల్గొనడంలో ఆంజనేయులకు మంచి పేరు ఉంది. ఈకార్యక్రమంలో అవనిగడ్డ సిఐ శ్రీనివాస్, ఎస్ ఐ వి రాజేంద్రప్రసాద్ తో పాటు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

పోలీస్‌స్టేషన్ భవన నిర్మాణ పనుల పరిశీలన

ప్రజాశక్తి-గన్నవరం (హనుమాన్‌జంక్షన్) : గన్నవరం ఎమ్మెల్యే వల్లభనేని వంశీ ఆదివారం హనుమాన్ జంక్షన్ లో జరిగిన ఒక కార్యక్రమానికి హాజరై అక్కడ నుండి నిర్మాణ దశ లో ఉన్న హనుమాన్ జంక్షన్ పోలీస్ సర్కిల్ కార్యాలయ భవనాన్ని సందర్శించారు. భవన నిర్మాణ విషయంలో జరుగుతున్న పనులు గురించి కమిటీ సభ్యుడైన యర్రంశెట్టి వెంకట రామాంజనేయులుని వివరాలు అడిగి తెలుసుకున్నారు. అదే విదంగా నిర్మాణ విషయంలో పలు సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో హనుమాన్ జంక్షన్ సిఐ నరసింహమూర్తి, ఎస్ఐ జనార్దన్ పాల్గొన్నారు.

బందరు టు రేపల్లె బస్సు సర్వీసు పునరుద్ధరణ

ప్రజాశక్తి - మచిలీపట్నం అర్బన్ : ప్రయాణికుల సౌకర్యార్థం మచిలీపట్నం నుండి రేపల్లెకు ఏపిఎస్ ఆర్టిసి పల్లె వెలుగు బస్సు సర్వీసు పునరుద్ధరించినట్లు బందరు డిపో మేనేజర్ టి పెద్ది రాజులు ఒక ప్రకటనలో తెలిపారు. ప్రతి రోజూ మచిలీపట్నం డిపో నుండి 7.10 గం., 11.10 గం., 15.10 గం.లకు, అలానే రేపల్లె నుండి 09.15 గం., 13.10గం., 17.00 గంటలకు సర్వీసు నడుస్తుందన్నారు. ప్రయాణికులు అవకాశాన్ని వినియోగించు కోవాలని కోరారు.

నాలుగు వరుసల రహదారిగా విస్తరించాలి

కలెక్టర్‌కు బొర్రా కిరణ్ వినతి

ప్రజాశక్తి-ఇబ్రహీంపట్నం కొండపల్లి గ్రామస్థాయి నుండి పురపాలక స్థాయికి ఎదిగిన నేపథ్యంలో కొండపల్లిలోని ప్రధాన రహదారి నాలుగు వరసల రహదారిగా విస్తరించేందుకు చర్యలు తీసుకోవాలని కో రుతూ ఎన్‌టిఆర్ జిల్లా కలెక్టర్ డిల్లీరావుకు విజయవాడలోని జిల్లా కలెక్టర్ కార్యాలయంలో స్థానిక నాయకులతో కలిసి వినతిపత్రం అందజేసినట్లు ఎన్‌టిఆర్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బొర్రాకిరణ్ తెలిపారు. ఈ సందర్భంగా బొర్రా కిరణ్ మాట్లాడుతూ కొండపల్లిలో ఆనాటి జనాభా దృష్ట్యా 30 ఏళ్ళ క్రితం రోడ్డు వెడల్పు చేశారని, ప్రస్తుతం పెరిగిన జనాభాను తగ్గట్టు విస్తరణ చేయాల్సిన అవసరం ఉందన్నారు. పారిశ్రామికంగా మరియు పర్యాటకంగా అభివృద్ధి చెందిన కొండపల్లి నూతనంగా మున్సిపాలిటీ కావడంతో వాహనాలు పెరగి రద్దీ పెరిగి నిత్యం ట్రాఫిక్ సమస్యలతో ప్రజలు వాహనచోదకులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటు న్నార న్నారు. పురపాలిక నుండి ప్రత్యేక నిధులు కేటాయించి నాలుగు వరుసల రహదారి విస్తరించేందుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్‌ను కోరారు. కలెక్టర్‌ను కలిసిన వారిలో విజయవాడ పట్టణ అధ్యక్షులు నరహరిశెట్టి నరసింహారావు పిసిసి కార్యదర్శి పోతురాజు, ఏసుదాస్ పాల్గొన్నారు.

కలెక్టర్‌కు వినతిప్రతాన్ని అందజేస్తున్న బొర్రా కిరణ్

జర్మనీలో స్టాఫ్‌నర్సులకు ఉద్యోగ అవకాశాలు

- జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి ఎస్. శ్రీనివాసరావు

ప్రజాశక్తి - మచిలీపట్నం అర్బన్ : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివద్ధి సంస్థ (ఎపిఎస్ఎస్డిసి), టిఎకెటి ఇంటర్నేషనల్, ఎపిఎన్ఆర్టిఎస్ సంయుక్త ఆధ్వర్యంలో ఎస్సీ నర్సింగ్ చదువుకున్న అభ్యర్థులకు జర్మనీలో స్టాఫ్ నర్స్ లుగా అవకాశం కల్పిస్తున్నట్లు జిల్లా నైపుణ్యాభివద్ధి అధికారి ఎస్ శ్రీనివాసరావు ఒక ప్రకటనలో తెలిపారు. అభ్యర్థులు 20-35 వయస్సు కలిగి కనీసం 2 ఏళ్ళ సాధారణ అసుపత్రులలో అనుభవంతో జర్మన్ భాష నేర్చుకొనుటకు ఆసక్తి కలిగి ఉండాలని పేర్కొన్నారు. నర్సింగ్ గ్రాడ్యుయేట్ (బీఎస్సీ) పూర్తి చేసి ఉండాలని చెప్పారు. విజయవాడ కెఎల్ విశ్వవిద్యాలయంలో జర్మన్ భాష శిక్షణపై బి1 స్థాయి వరకు నిర్వహించబడే ఉచిత ఆన్ లైన్ తరగతులకు తప్పనిసరిగా హాజరు కావాలన్నారు. భాషపై శిక్షణ అనంతరం జర్మనీలో పనిచేయడానికి ఆఫర్ లెటర్ ఇవ్వబడుతుందని తెలిపారు. ఆవసరమైన పత్రాలు రిజ్యూమ్, ఎడ్యుకేషనల్ సర్టిఫికెట్లు, చెల్లుబాటు అయ్యే పాస్ పోర్ట్, ఆనుభవధవీకరణ పత్రం తప్పని సరిగా ఉండాలని తెలిపారు. జర్మనీ వెళ్లేందుకు విమాన ఛార్జీలు ఉచితంగా ఇస్తారన్నారు. మొదటి 6 నెలలు ఉచిత భోజనం, వసతి కల్పిస్తారని, ప్రారంభ జీతం నెలకు వెయ్యి యూరోలు (రూ29 వేలు) ఉంటుందని తెలిపారు. ఆరు నెలల కాలంలో జర్మనీలో బి2 పరీక్ష శిక్షణ ఇస్తారని, ఉత్తీర్ణత సాధించిన అనంతరం నెలకు 2 వేల ఐదు వందల యూరోలు జీతం అందుతుందన్నారు. శిక్షణ తరగతులు విజయవాడ సమీపంలోని కెఎల్ విశ్వవిద్యాలయంలో 1 జూలై నుండి ప్రారంభమవుతాయన్నారు. వారం వారీ 48 గంటలు ఏ 6 గంటలు/ రెండు నెలల పాటు జరుగుతాయని, విద్యార్థులు డే స్కాలర్ కానీ హాస్టల్ ఎంచుకోవచ్చు అన్నారు. శిక్షణా కాలంలో, హాస్టల్లో ఉండే అభ్యర్థి హాస్టల్ ఫీజు చెల్లించాల్సిన అవసరం ఉందన్నారు. రిజిస్ట్రేషన్ నమోదు కొరకు www.apssdc.in /home/online ProgramRegistration లింకులో ఈ నెల 30 వరకు చేసుకోవాలని సూచించారు. ఆసక్తి గల అభ్యర్థులు సర్టిఫికేట్స్ helpline@apssdc.in మెయిల్ ఐడికి లేదా కాల్ సెంటర్ నంబరు 99888 53335 కు షేర్ చేయవచ్చన్నారు.

30న ధర్నా విజయవంతం చేయాలని ధర్నా

విజయవాడ : కరెంట్ భారాలు తగ్గించాలని కోరుతూ ఈనెల 30వ తేదీన యనమలకుదురు తాడిగడప కరెంట్ ఆఫీస్ వద్ద జరిగే నిరసనలో ప్రజలు పాల్గొనాలని సిపిఎం ఆద్వర్యంలో ఆదివారం ఆందోళన నిర్వహించారు. అనంతరం కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఉప్పాడ త్రిమూర్తులు, ఎస్.కె మస్తాన్వలి, ఎస్.కెబాబు, పుసులూరి లక్ష్మీనారాయణ, సిహెచ్ రాంబాబు, పుసులూరి సత్యనారాయణ,.దిసరి సింహాచలం, ప్రగడఉపేంద్ర, ఎస్ కే వలెమ్మ, ఉప్పాడ ఈశ్వరి, సిహెచ్ లక్ష్మి, దమ్మాటి గోపి తదితరులు పాల్గొన్నారు.

ఆలయ నిర్మాణ పనులు పరిశీలన

ప్రజాశక్తి-పెనుగంచిప్రోలు : స్థానిక పురాతకాలం నాటి శ్రీ స్వయంభూ శంభు లింగేశ్వర స్వామి వారి ఆలయం పునర్ణిర్మాణ పనులను ఆదివారం శ్రీ స్వయంభూ శంభు లింగేశ్వర స్వామి వారి ఆలయం కమిటీ చైర్మన్ వాసిరెడ్డి బెనర్జీ తో కలిసి రాష్ట్ర ప్రభుత్వవిప్ సామినేని ఉదయభాను పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎక్కడ ఇలాంటి అలసత్వం లేకుండా నిర్మాణపు పనులను త్వరతగతిన పూర్తి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పూసల కార్పొరేషన్ డైరెక్టర్ చేని కుమారి రాష్ట్ర మైనింగ్ కార్పొరేషన్ డైరెక్టర్ బాత్తుల రామారావు పెనుగంచిప్రోలు మండలం ఎంపీపీ గాంధీ, మాజీ ఎంపీపీ గూడపాటి శ్రీనివాసరావు, వైసీపీ మండల అధ్యక్షులు వూట్ల నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ భారాలు రద్దు చేయాలని పాదయాత్ర

పాదయాత్ర నిర్వహిస్తున్న దోనేపూడి కాశీనాథ్

చందర్లపాడులో కరపత్రాలు ఆవిష్కరిస్తున్న నాయకులు

ప్రజాశక్తి - విజయవాడఅర్బన్ : మొఘల్రాజపురం 7వ డివిజన్ సిపిఎం కమిటీ ఆధ్వర్యంలో విద్యుత్ చార్జీల భారాలపై ఆదివారం పాదయాత్ర జరిగింది. ఈ పాదయాత్రలో ముఖ్య అతిధిగా పాల్గొన్న సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యులు దోనేపూడి కాశీనాథ్ మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఇప్పటికి ఏడు సార్లు విద్యుత్ చార్జీలను పెంచారన్నారు. ఎన్నికల ముందు విద్యుత్ చార్జీలు పెంచమని ప్రజలని నమ్మించి గత ఏ ప్రభుత్వాలు వేయనంత భారాన్ని వైసిపి ప్రభుత్వం వేస్తుందన్నారు. 2014లో వినియోగించుకున్న విద్యుత్తు ఇప్పుడు బిల్లులు వసూళ్ళు చేయడం సిగ్గుచేటన్నారు. ఇప్పటికే 10,000 కోట్ల మేర ట్రూ అప్ చార్జీలు, సర్దుబాటు చార్జీలు వేసి వసూళ్ళు చేస్తుంటే ఇప్పుడు మరో పదివేల కోట్లకు వసూళ్ళ ఎ) ప్రారంభించారన్నారు. జగన్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక 20 వేల కోట్ల భారాన్ని ప్రజలపై మోపారన్నారు. బిజెపి కేంద్రంలో ఉండి విద్యుత్ సంస్కరణలు అమలు చేయమంటే అన్ని రాష్ట్రాల కంటే ముందు మన రాష్ట్రంలోనే అమలు జరుపుతున్నారన్నారు. ప్రక్కనున్న రాష్ట్రాలు, బిజెపి పాలిత రాష్ట్రాలతో సహా ఈ విధానాన్ని వ్యతిరేకిస్తుంటే జగన్ మాత్రం జీహుజూర్ అనడం బిజెపికి మోకరిల్లడమే అన్నారు. బిజెపి ఏది చెబితే అది రాష్ట్రంలో అమలు జరిపి ప్రజలపై భారాలు మోపుతున్నారన్నారు.ఇప్పుడు స్మార్ట్ మీటర్ల పేరుతో మరో అటు బిజెపి రాష్ట్రంలో వైసిపి ప్రతిపాదనలు తయారుచేసిందన్నారు. 3000రూపాయలున్న స్మార్ట్ మీటర్ను 13000 రూపాయలకు ప్రజల నెత్తిన భారం వేసేందుకు సిద్ధం చేసారని, ఈ మొత్తాన్ని నెలకు 120 నుండి 130 రూపాయలు వసూళ్ళు చేస్తారన్నారు. విద్యుత్ వినియోగించుకోవాలంటే ముందే రీచార్జ్ చేయాల్సిన పరిస్థితి ఈ స్మార్ట్ మీటర్లు ద్వారా తీసుకువస్తారన్నారు. స్మార్ట్ మీటర్ల దోపిడి ప్రజలంతా వ్యతిరేకించాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నగర కార్యదర్శివర్గ సభ్యులు పుప్పాల కష్ణ, నగర నాయకులు పటమట మురహరి, దావులూరి శ్రీనివాస్ పాల్గొన్నారు.

విద్యుత్ భారాలను రద్దు చేయాలని కరపత్రాల పంపిణీ

ప్రజాశక్తి-విజయవాడ : విద్యుత్ భారాలను రద్దు చేసుకోవాలని కోరుతూ ఈ నెల 30న వామపక్షాల ఆధ్వర్యంలో విద్యుత్ సబ్ స్టేషన్ల వద్ద జరుగుతున్న ధర్నాలను విజయవంతం చేయాలని కోరుతూ రాణాగారితోట 17వ డివిజన్ సిపిఎం ఆధ్వర్యంలో ఇంటింటికీ కరపత్రాల పంపిణీ కార్యక్రమం ఆదివారం జరిగింది. రాణాగారి తోటలోని తారకరామానగర్, బావనయ్యనగర్, భూపేష్‌గుప్తా నగర్ తదితర ప్రాంతాల్లో పార్టీ నాయకులు, కార్యకర్తలు ఇంటింటికీ తిరుగుతూ వేలాది కరపత్రాలను ఆపార్టీ నాయకులు, కార్యకర్తలు పంపిణీ చేశారు. కార్యక్రమానుద్దేశించి పార్టీ నాయకులు తమ్మిన చంద్రశేఖర్ మాట్లాడుతూ...విద్యుత్ సర్దుబాటు చార్జీలను ఉపసంహరించుకోవాలని, స్మార్ట్ మీటర్లనురద్దు చేసుకోవాలని కోరుతూ ఈ నెల 30న విద్యుత్ సబ్ స్టేషన్ వద్ద నిర్వహించే ధర్నాలో పెద్ద ఎత్తున ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.ఆదాని లాంటి కార్పొరేట్ కంపెనీల లాభాల కోసం కేంద్రంలోని మోడీ ప్రభుత్వం అమలు చేస్తున్న విద్యుత్ సంస్కరణలను తూచా తప్పకుండా రాష్ట్రంలోని వైఎస్‌జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం అమలుచేస్తుందని విమర్శించారు. వీటి పర్యవసానంగా విద్యుత్ చార్జీలు వివిధ రూపాల్లో భారాలు మోపుతూ ప్రజల నడ్డి విరుస్తున్నాయని అన్నారు. విద్యుత్ చార్జీలను ఉపసంహరించుకోకపోతే ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు కందుకూరి వెంకటేశ్వరరావు, ఎ కోటిరెడ్డి, అప్పలనాయుడు, షేక్ హిదయతుల్లా, టి రామారావు తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-చందర్లపాడు : రాష్ట్ర ప్రభుత్వం ప్రజలపై వేస్తున్న కరెంట్ భారాలు తగ్గించాలని చందర్లపాడు మండల కేంద్రంలో కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ జిల్లాకమిటీ సభ్యులు చనుమోలు సైదులు మాట్లాడుతూ గత సంవత్సరం కరెంటు చార్జీలు పెంచి 1400 కోట్ల రూపాయల భారం మోపారని, ప్రజల కళ్ళు కప్పి గత పది ఏళ్ల నుంచి వాడుకున్న కరెంటుకు బిల్లులు కట్టినా మళ్ళీ సర్దుబాటు ఛార్జీల పేరుతో జనం నెత్తిన తాజాగా 6 వేల కోట్ల రూపాయల భారం వేశారని దుయ్యబట్టారు. నాలుగేళ్లలో 25 వేల కోట్ల రూపాయల ప్రజల నెత్తిన మోపారన్నారు. ఇక ప్రభుత్వంపై పోరుకు ప్రజలు మరో విద్యుత్ ఉద్యమానికి సిద్ధం కావాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ శాఖ కార్యదర్శి షేక్ హుస్సేన్, తోటరామా రావు, ఉద్దండు తదితరులు పాల్గొన్నారు.

అనుమతి లేకుండా అపార్ట్‌మెంట్ నిర్మాణాలు

ప్రజాశక్తి -నందిగామ : నందిగామ రైతుపేటలో వెంకటేశ్వర హాస్పిటల్ వీధిలో నిబంధనలకు విరుద్ధంగా ఏడు అంతస్తులు బహుళ నిర్మాణాలు చేస్తూ దర్జాగా బిల్డర్లు వ్యవహరిస్తున్నా అధికారులు పట్టించుకోవడం లేదు. మాముళ్ళ మత్తులో సిఆర్‌డిఏ, మున్సిపల్ అధికారులు వ్యవహరిస్తున్నారని ప్రజలు చర్చించుకుంటున్నారు. నందిగామలో 100కు పైగా అపార్టుమెంటు నిర్మాణాలు జరుగుతున్నాయి. నందిగా మున్సిపాలిటీ నిబంధన ప్రకారం అనుమతులు లేవు కానీ అందుకు విరుద్ధంగా ఒక అపార్ట్మెంట్ నిర్మాణంకు రెండు లక్షల నుండి 3 లక్షల వరకు అధికారులు మామూలు తీసుకొని అడ్డగోలుగా అనుమతులు ఇస్తున్నారని విమర్శలు వ్యక్తమవుతున్నాయి అధికార పార్టీ నాయకుల అండదండలతోనే నందిగామలో అపార్ట్మెంట్ నిర్మాణాలు అక్రమంగా కొనసాగుతున్నాయని ఆరోపణలు వ్యక్తం అవుతున్నాయి. సిఆర్‌డిఏ అధికారులు తక్షణమే స్పందించి అక్రమ అపార్ట్మెంట్ నిర్మాణాలపై చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

223 మందికి ఉచిత వైద్యం

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : నగరంలోని ఎం. జె. నాయుడు హాస్పటల్ ఆధ్వర్యంలో ఆదివారం సింగ్ నగర్లో ఉచిత వైద్య శిబిరం జరిగిందని ప్రముఖ వైద్యులు డాక్టర్ ఎం. జె.నాయుడు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ శిబిరంలో స్థానికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారని తెలిపారు. మొత్తం 223 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేసినట్లు తెలిపారు.

క్షతగాత్రుడికి సాయం అందజేత

ప్రజాశక్తి-పెనుగంచిప్రోలు : గత కొన్ని మాసాలు క్రితం రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన తన్నీరు గోపీనాథ్ కు జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు బండ్రెడ్డి రామకష్ణ ఆదివారం 50,000 రూపాయలు చెక్కను బాధితుడికి అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ప్రమాదంలో ఒకరు మతి చెందగా మరో ఒకరికి తీవ్ర గాయాలయ్యాయని, మృతి చెందిన జన సైనికుడుకు ప్రమాద భీమా చెక్కును గతంలోనే అందించామన్నారు. ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన తన్నీరు గోపీనాథ్ కు 50,000 రూపాయల చెక్కును అందించామన్నారు.

కరకట్ట నిర్మాణానికి కృషి : ఉదయభాను

ప్రజాశక్తి-పెనుగంచిప్రోలు : స్థానిక మున్నేరు వెంబడి కరకట్ట నిర్మాణానికి కషి చేస్తానని ప్రభుత్వ విప్ సామినేని ఉదయభాను పేర్కొన్నారు. శ్రీ తిరుపతమ్మ అమ్మవారి దర్శనానికి వచ్చే భక్తులు సౌకర్యార్థం గ్రామంలో ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా సుబ్బయ్య గూడెం వైపు వెళ్ళు మైత్రి రోడ్డు పనులకు ఆదివారం ఆయన భూమి పూజ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మైత్రి రోడ్డు మీదుగా శ్రీ తిరుపతమ్మ అమ్మవారి కళ్యాణం జరిగే స్థలం వరకు గ్రావెల్ రోడ్డు నిర్మాణానికి పనులు ప్రారంభించామన్నారు. మైత్రి రోడ్డుతో పాటు మున్నేరు వెంబడి కరకట్ట నిర్మాణానికి కషి చేస్తానని తెలిపారు. వెంటనే అధికారులను అంచనాలు సిద్ధం చేసి, ప్రతిపాదనలు రూపొందించాలని కోరారు. గ్రామ సర్పంచ్ వేల్పుల పద్మ కుమారి, జడ్పిటిసి పూట్ల నాగమణి, ఎంపీపీ మార్కపుడి గాంధీ, మండల పార్టీ అధ్యక్షులు వుట్ల నాగేశ్వరరావు, సీనియర్ నాయకులు వేల్పుల రవికుమార్ పాల్గొన్నారు.

మొక్కలు నాటి సంరక్షించుకోవాలి

ప్రజాశక్తి-జగ్గయ్యపేట: భూమిని, పర్యావరణాన్ని రక్షించుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందని, ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి సంరక్షించాలని ప్రభుత్వవిప్ సామినేని ఉదయభాను అన్నారు. నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ యువనాయకులు సామినేని వెంకట కష్ణ ప్రసాద్ బాబు 50 వేల రూపాయలతో కడియం నుండి తెప్పించిన 250 మామిడి మొక్కలను జామియా మసీద్ పెద్దలకు అందించారు. పట్టణంలోని బలుసుపాడు రోడ్డు నందు ఈద్గా ఆవరణలో మామిడి మొక్కలను సామినేని ఉదయభాను నాటారు. ఈ సందర్భంగా ఉదయభాను మాట్లాడుతూ మొక్కలు నాటి వదిలివేయకుండా వాటిని సంరక్షించే బాధ్యత తీసుకోవాలన్నారు. మనిషి ఎక్కువ కాలం ఆరోగ్యంగా ఉండాలంటే చెట్లు అవసరం అన్నారు. నాటిన ప్రతి మొక్కల సంరక్షణకు చుట్టూ ట్రీ గార్డ్స్ ఏర్పాటు చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ ముస్లిం మైనార్టీ అధ్యక్షులు షేక్ మొయిద్దీన్, జామియా మసీద్ ప్రెసిడెంట్ షేక్ జలీల్, వైస్ ప్రెసిడెంట్ షేక్ ఇస్మాయిల్, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

నేడు యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు వెంకటేశ్వర్లు నందిగామ రాక

ప్రజాశక్తి -నందిగామ : విద్యారంగ, ఉపాధ్యాయ రంగ సమస్యలపై చర్చించడానికి యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు నక్కా వెంకటేశ్వర్లు సోమవారం నందిగామ వస్తున్నారని యుటిఎఫ్ ఎన్టీఆర్ జిల్లా కోశాధికారి మహేశ్వర వెంకటేశ్వరరావు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. అనంతరం నందిగామ యుటిఎఫ్ కార్యాలయంలో జరిగే సదస్సులో పాల్గొంటారని తెలిపారు.

సైన్స్ పరిశోధనలను ప్రోత్సహించాలి : జెవివి

ప్రజాశక్తి - తిరువూరు : రోజురోజుకూ మూఢ నమ్మకాలు పెరుగుతున్న ప్రస్తుత పరిస్థితుల్లో సైన్స్ పరిశోధనలను మరింత ప్రోత్స హించాల్సిన అవసరం ఉందని జెవివి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎల్. గంగాధర్ అన్నారు. స్థానిక సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో ఆదివారం జరిగిన జెవివి సమావేశంలో ఆయన మాట్లాడుతూ సైన్స్ పరిశోధ కులకు ఇచ్చే పురస్కా రాలను రద్దు చేయడం, శాస్త్రీయ దక్పథం పెంచే పాఠాలను తొలగించ డం వంటి చర్యల వల్ల సమాజంలో మూఢ నమ్మకాలు మరింత పెరిగే అవకాశాలు ఉన్నాయని, వెంటనే రాజ్యాంగ మౌలిక లక్షణాలపై అవగా హన పెంచడం, శాస్త్రీయ ఆలోచనలు పెంచే పాఠాలను పాఠ్య పుస్తకాలలో చేర్చడం, శాస్త్రవేత్తలకు మరిన్ని ప్రోత్సాహకాలను అందించడం, దేశ వ్యాప్తంగా మూఢ నమ్మకాల నియంత్ర ణ చట్టాన్ని తీసుకురావడం వంటి చర్యలు చేపట్టాలని ఆయన కోరారు.కార్యక్రమంలో జెవివి ప్రతినిధులు యం.రాం ప్రదీప్, ఎం.నాగేంద్ర ప్రసాద్, పి.శోభన్‌బాబు, డి.సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు..

రోడ్డు విస్తరణ పనుల్లో అవకతవకలు

ప్రజాశక్తి -నందిగామ : నందిగామ పట్టణంలో సి ఎస్ ఆర్ గ్రాండ్స్ తో నిర్మిస్తున్న రోడ్డు విస్తరణ పనులు నాణ్యత లోపాల వల్ల వాహనాలు కంగిపోతున్నాయి. నందిగామ గాంధీ సెంటర్ నుండి చందాపురం అండర్పాస్ వరకు చందర్లపాడు రోడ్డు విస్తరణ పనులు మరియు గాంధీ సెంటర్ నుండి డివిఆర్ కాలనీ అండర్పాస్ వరకు రామన్నపేట రోడ్డు విస్తరణ పనులు జరుగుతున్నాయి. గాంధీ సెంటర్ నుండి చందర్లపాడు రోడ్డు తారు రోడ్డు నిర్మాణ పనులు జరుగుతున్నాయి. తారు రోడ్డు వేసిన వారం రోజుల్లోనే వాహనాల కంగిపోవడం పలు విమర్శలకు తావిస్తోంది. చందాపురం బైపాస్ రోడ్డు వద్ద శనివారం రాత్రి ఓవర్ లోడ్ లారీ రావడంతో తారు రోడ్డో లారీ టైర్ కుంగిపోయింది. రోడ్డు నిర్మాణ పనుల్లో కాంట్రాక్టర్ నాణ్యత ప్రమాణాలు పాటించకపోవడం వల్లే వాహనాలు కంగిపోతున్నాయని పలువురు విమర్శలు చేస్తున్నారు. అధికార పార్టీ ప్రజా ప్రతినిధులు అధికారులు కాంట్రాక్టర్లు కుమ్మక్కై రోడ్డు విస్తరణ పనుల్లో భారీగా అవినీతి అక్రమాలకు పాల్పడుతూ ప్రజల సొమ్ము దుర్వినియోగం చేస్తున్నారని పలువురు టిడిపి నాయకులు ఆరోపిస్తున్నారు.

రోడ్డుపై కుంగిన లారీ

నూతన టెక్నాలజీతోనే అద్భుత అవకాశాలు

కాకినాడ జెఎన్‌టియు ఉపకులపతి డాక్టర్ జి.వి.ఆర్.ప్రసాదరాజు

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు

శాస్త్ర, సాంకేతిక రంగాల్లో ప్రపంచవ్యాప్తంగా రోజురోజుకూ కొత్త మార్పులు వస్తున్నాయనీ, నేటి డిజిటల్ టెక్నాలజీతో పోటీపడేలా విద్యార్థులు తయారుకావాలనీ, తద్వారానే అద్భుతమైన ఉద్యోగ అవకాశాలు వస్తాయని కాకినాడ జెఎన్‌టియు ఉపకులపతి డాక్టర్ జి.వి.ఆర్.ప్రసాదరాజు అన్నారు. శేషాద్రిరావు గుడ్లవల్లేరు ఇంజనీరింగ్ కాలేజీలో 2019-23 బ్యాచ్‌కు చెందిన విద్యార్థులకు గ్రాడ్యుయేషన్ డే కార్యక్రమాన్ని కళాశాల ప్రాంగణంలో ఎగ్జామ్ కమ్ మీటింగ్ హాలులో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిథిగా డాక్టర్ జి.వి.ఆర్.ప్రసాదరాజు ముఖ్య అతిథిగా మాట్లాడారు. రాబోయే రోజుల్లో టెక్నాలజీ ఆధారిత రంగాల్లో నియామకాలు జోరుగా ఉంటాయని అనేక నివేదికల ద్వారా తెలుస్తోందన్నారు. 'ఐటీ, బ్యాంకింగ్, ఫైనాన్షియల్ సర్వీసెస్, ఇన్సూరెన్స్ (బీఎఫ్ఎస్ఐ), ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, మెషీన్ లెర్నింగ్ వంటి రంగాల్లో నియామకాలకు డిమాండ్ పెరుగుతోందన్నారు. వేగవంతమైన సాంకేతికతను స్వీకరించడంతో ఏఐ, మెషీన్ లెర్నింగ్ పాత్ర 2022 నుంచి వృద్ధి చెందుతోందన్నారు. నూతన సాధారణ స్థితికి అనుగుణంగా కంపెనీలు సంస్థాగత వ్యూహాలు, లక్ష్యాలను మార్చుకున్నప్పుడు సాంకేతికతను స్వీకరించడం మళ్లీ రెట్టింపు అయ్యిందన్నారు. ఉద్యోగాల మార్పు, ఉపాధి సంక్షోభం నేపథ్యంలో నిపుణులైన మానవ వనరుల కోసం వేట పెరగడంతో నైపుణ్యం పెంచుకునే ప్రక్రియ కొత్త స్థాయికి చేరుకుందన్నారు. భవిష్యత్తులో ప్రతిభను నిలుపుకోవడంలో ఉద్యోగి సౌలభ్యం కీలకమన్నారు. మార్కెట్లో ఉన్న భారీ డిమాండ్‌తో ఉద్యోగులు తమకు నచ్చిన వృత్తిని ఎంచుకోవడానికి తలుపులు తెరుస్తోందన్నారు. ఏఐ, మెషీన్ లెర్నింగ్ విభాగాల్లో పెట్టుబడులు వచ్చే రెండేళ్లు ఏటా 33.49 శాతం అధికం అవుతాయనే సంకేతాలు ఉన్నాయన్నారు. చాట్‌బోట్స్ వినియోగం పెరుగుతోందన్నారు. వేగంగా విస్తరిస్తున్న భారతీయ ఫిన్‌టెక్ రంగం 2025 నాటికి ప్రపంచంలోనే మూడో అతిపెద్ద మార్కెట్‌గా అవతరిస్తుందని అంచనాలు ఉన్నాయన్నారు. 2022లో ఐటీ పరిశ్రమ ఏడు శాతం వద్ధి చెందిందన్నారు. రాబోయే రోజుల్లో బిగ్ డేటా అనలిటిక్స్ ఉద్యోగాలకు భారీ డిమాండ్ ఉండొచ్చునన్నారు. ఇంజనీరింగ్ కోర్సులు పూర్తిచేసిన విద్యార్థులంతా మంచి ఉద్యోగాల్లో స్థిరపడాలని ఆకాంక్షించారు. కళాశాల ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు ప్రత్యేకంగా నిర్వహించిన బ్యాండ్ బందంతో విసి గౌరవ వందనాన్ని స్వీకరించారు.

సభలో మాట్లాడుతున్న విసి ప్రసాదరావు

అనంతరం కళాశాల చైర్మన్ డాక్టర్ నాగేశ్వరరావు వల్లూరుపల్లి స్వాగతోపన్యాసం చేశారు. దేశభక్తి గీతాన్ని కళాశాల విద్యార్థినులు రాగయుక్తంగా ఆలపించారు. ప్రిన్సిపాల్ డాక్టర్ జి.వి.ఎస్.ఎస్.ఆర్.వి.ప్రసాద్ కళాశాల వార్షిక నివేదికను సమర్పించారు. కళాశాల ప్రగతిని, విద్యార్థులు సాధించిన విజయాలను, వివిధ బహుళజాతి కంపెనీల్లో పొందిన కొలువులను, అధ్యాపకుల పురోగతిని, విద్యార్థులకు కల్పిస్తున్న సౌకర్యాలు, సదుపాయాలు తదితర విషయాలను వివరించారు. ఇప్పటికి 917 మంది విద్యార్థులు ఇంజనీరింగ్ డిగ్రీని పూర్తిచేయగా వివిధ బహుళజాతి కంపెనీల్లో 874 మంది కొలువుదీరినట్లు తెలిపారు. గరిష్టంగా సంవత్సర ఆదాయం రూ.30 లక్షల ప్యాకేజీ, కనిష్టంగా రూ.4.8 లక్షల ప్యాకేజీలతో విద్యార్థులు వివిధ బహుళ జాతీయ కంపెనీలలో ఉద్యోగం పొందినట్లు ఆయన తెలిపారు. వైస్ ప్రిన్సిపాల్ అకడమిక్స్ డాక్టర్ ఎం.ఆర్.సి.హెచ్.శాస్త్రి పర్యవేక్షణలో పట్టభద్రులైన విద్యార్థిని విద్యార్థులచే అకడమిక్ టాపర్స్ జయకిన్నెర, అమూల్య, ఇతర విద్యార్థిని విద్యార్థులతో స్నాతకోత్సవ ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం జెఎన్‌టియుకె (కాకినాడ) జారీ చేయబడిన ప్రొవిజనల్ (తాత్కాలిక) సర్టిఫికెట్లను ఉపకులపతి చేతుల మీదుగా అందచేశారు. సివిల్ ఇంజినీరింగ్ నుండి 129 (79.14 శాతం), ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ ఇంజినీరింగ్ నుండి 82 (73.87 శాతం), మెకానికల్ ఇంజినీరింగ్ నుండి 108 (64.29శాతం), ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజినీరింగ్ నుండి 239 (90.53శాతం), కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజినీరింగ్ నుండి 248 (91.85 శాతం), ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ నుండి 111(83.38 శాతం) మంది విద్యార్థులు పాల్గొన్నారు. జాతీయ విద్యావిధానం 2020 నియమ నిబంధనలకు సంబధించి ఉండాల్సిన నాణ్యతా ప్రమాణాలతో ఉత్తమ విద్యా సంస్థగా శేషాద్రిరావు గుడ్లవల్లేరు ఇంజినీరింగ్ కాలేజీ ఉందని విసి డాక్టర్ జి.వి.ఆర్.ప్రసాదరాజు యాజమాన్యాన్ని అభినందించారు. ఏటాటా విశ్వవిద్యాలయాల్లో నిర్వహించే స్నాతకోత్సవ కార్యక్రమాలకు ధీటుగా ఎన్నో వ్యయ ప్రయాసలకోర్చి విద్యార్థుల్లో నూతనోత్తేజం నింపటానికి క్రమం తప్పకుండా వార్షికోత్సవాలను నిర్వహించటం అభినందనీయమన్నారు. 2023 క్లాస్ టాపర్ వేలడిక్టోరియన్ కమ్మర టేబీ అమూల్య తన అనుభవాలను తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల చైర్మన్ డాక్టర్ నాగేశ్వరరావు వల్లూరుపల్లి, కోచైర్మన్ ముసునూరి శ్రీనివాసరావు, సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ ఇంజినీర్ సత్యనారాయణ రావు వల్లూరుపల్లి,కోసెక్రటరీ అండ్ కరస్పాండెంట్ రామకృష్ణ వల్లూరుపల్లి, కళాశాల ప్రమోటర్ ఆఫ్ సొసైటీ అధ్యక్షులు వల్లభనేని సుబ్బారావు, ఉపాధ్యక్షులు కొడాలి వెంకట కృష్ణారావు, గవర్నింగ్ బాడీ మెంబర్ వెంకట వల్లూరుపల్లి, యాజమాన్య సలహాదారులు డాక్టర్ పి.రవీంద్ర బాబు, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జి.వి.ఎస్.ఎస్.ఆర్.వి.ప్రసాద్, వైస్ ప్రిన్సిపాల్స్ డాక్టర్ పి.కోదండరామారావు, డాక్టర్ ఎం.ఆర్.సి.హెచ్.శాస్త్రి, డైరెక్టర్ (ఎస్ అండ్ఎ) డాక్టర్ బి.కరుణ కుమార్, వివిధ విభాగాధిపతులు, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థినీ విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ఉప్పాల రాంప్రసాద్‌కు ఘన నివాళి

ప్రజాశక్తి-పమిడిముక్కల

పెదన నియోజకవర్గం కోడూరు శివారు కొత్తూరు గ్రామానికి చెందిన మాజీ డిసిఎంఎస్ ఛైర్మన్ ఉప్పాల రాంప్రసాద్ ఇటీవల మృతిచెందిన విషయం తెలిసిందే. ఆయన స్వగ్రామానికి పమిడిముక్కల మండలానికి చెందిన వైసిపి నాయకులు ఆదివారం

జెడ్పీ చైర్‌పర్సన్ ఉప్పాల హారికతో మాట్లాడుతున్న నాయకులు

వెళ్లారు. ఉప్పాల రాంప్రసాద్ చిత్ర పటానికి పూలమాలలు వేసిఘనంగా నివాళులర్పించారు. హనుమంతపురం గ్రామ సర్పంచ్ కలపాల రాంబాబు అధ్వర్యంలో కృష్ణా జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ ఉప్పాల హారిక రాము దంపతులను పరామర్శించి ఓదార్చారు. పమిడిముక్కల మండల పరిషత్ ఉపాధ్యక్షులు కొడమంచిలి మహేష్, మాజీ మండలాధ్యక్షులు శొంఠి వెంకటేశ్వరరావు పరామర్శించిన వారిలో ఉన్నారు. ఈ సందర్భంగా కలపాల రాంబాబు, శొంఠి వెంకటేశ్వరరావు, కొడమంచిలి మహేష్ మాట్లాడుతూ రాంప్రసాద్ వైయస్సార్ పార్టీ అధినేత జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు పార్టీ బలోపేతానికి విశేషంగా పనిచేశారని గుర్తుచేశారు.

గృహ నిర్మాణాలపై అవగాహనా ర్యాలీ

ప్రజాశక్తి-పెదపారుపూడి

ప్రధానమంత్రి ఆవాజ్ యోజన పథకం ద్వారా అర్బన్ ఏరియాల్లో అర్హత ఉన్న లబ్ధిదారులు ప్రభుత్వం పూర్తి సబ్సిడీతో ఇచ్చే రుణాలతో ఇంటి నిర్మాణాలు చేపట్టి త్వరితగతిన పూర్తి చేయాలని మండల గృహ నిర్మాణ శాఖ ఏఈ మల్లికార్జున రావు ఆదివారం

ర్యాలీలో పాల్గొన్న ఎఇ మల్లికార్జునరావు తదితరులు

తెలిపారు. ఈ సందర్భంగా ఏఈ మాట్లాడుతూ పి ఎం ఏ వై పథకాన్ని ప్రారంభించి ఈ ఏడాదికి ఎనిమిది సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా గృహ నిర్మాణ లబ్ధిదారులకు, అవగాహన కల్పించేందుకు పెదపారుపూడి గ్రామ వీధులలో ర్యాలీ నిర్వహించినట్లు ఆయన తెలిపారు. రూ.1.80 లక్షలు ప్రభుత్వం పూర్తి సబ్సిడీతో లబ్ధిదారులకు ఇస్తోందన్నారు. గృహ లబ్ధిదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ పొనుగుమాటి రజిని, సర్పంచ్ సప్పిడి సమీరా కిషోర్, వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

అర్హులందరికీ సిసిఆర్‌సి కార్డులు అందజేయాలి

ఏపి రైతు సంఘం కృష్ణాజిల్లా అధ్యక్షులు రాజులపాటి రామాంజనేయులు

ప్రజాశక్తి-పమిడిముక్కల

జిల్లాలోని అర్హులైన కౌలు రైతులందరికీ కౌలు గుర్తింపు కార్డులు (సిసిఆర్‌సి) జారీచేయాలని ఏపి రైతు సంఘం కృష్ణాజిల్లా అధ్యక్షులు రాజులపాటి రామాంజనేయులు రాష్ట్రప్రభుత్వాన్ని డిమాండ్‌చేశారు. జిల్లాలో గ్రామసభలు నిర్వహించి నిజమైన కౌలుదారును గుర్తించి వారందరికీ గుర్తింపు కార్డులు ఇవ్వాలని కోరారు. జిల్లాలో ప్రక్రియ నత్తనడకన సాగుతోందన్నారు. కౌలు రైతులకు గుర్తింపు కార్డులు ఇవ్వకపోవడంతో పంటల పెట్టుబడికి బ్యాంకుల రుణాలు అందక ప్రయివేటు వ్యాపారుల వద్ద ఎక్కువ వడ్డీకి కౌలు రైతులు అప్పులు తీసుకోవాల్సి వస్తోందన్నారు. సిసిఆర్‌సి కార్డులు లేకపోవటంతో ఇన్‌పుట్ సబ్సిడీపై విత్తనాలు, ఎరువులు, ప్రకృతి వైపరీత్యాల్లో పంటలు నష్టపోయినా పంటల బీమా, ప్రభుత్వ సాయం అందడం లేదన్నారు. ఈ పరిస్థితుల్లోనే కౌలు రైతులు అప్పుల ఊబిలో కూరుకుపోయి బయటపడే మార్గంలేక ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తాము పండించిన పంటను రైతు భరోసా కేంద్రంలో అమ్ముకునే అవకాశం ఇవ్వకుండా భూ యజమానికి ఆ పంట అమ్ముకునే హక్కు కల్పిస్తూ కౌలు రైతుకు ప్రభుత్వం తీవ్ర అన్యాయం చేస్తోందన్నారు. భూ యజమాని సంతకం నిబంధనను తొలగించి కార్డులు మంజూరుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని రామాంజనేయులు కోరారు.

సమాజాన్ని ప్రభావితం చేసే రచనలు రావాలి

ప్రజాశక్తి - మొవ్వ

రచయితలు సమాజాన్ని ప్రభావితం చేసే రచనలు చేయాలని మాజీ మంత్రి మండలి బుద్ధప్రసాద్ ఆశాభావం వ్యక్తంచేశారు. సమన్విత, సేఫ్, జిఆర్కే - పోలవరపు సాంస్కృతిక సమితి సంయుక్త ఆధ్వర్యంలో జరిగిన రెండు రోజుల కథా కార్యశాల ముగింపు సభ గ్రామంలోని అజయ్ భవన్‌లో

మాట్లాడుతున్న మండలి బుద్ధప్రసాద్

ఆదివారం జరిగింది. సమన్విత కన్వీనర్ డాక్టర్ దుట్టా శమంతకమణి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో బుద్ధప్రసాద్ మాట్లాడారు. గురజాడ 'దిద్దుబాటు'తో మొదలైన కథ నేటి వరకు ఎన్నో మార్పులకు నాంది పలికిందన్నారు. గురజాడ, కందుకూరి వీరేశలింగం రచనల ద్వారా సంస్కరణ ఉద్యమాలను నడిపించారన్నారు. ఈ కార్యశాల నుంచి సమాజాన్ని ఆలోచింపజేసే మంచి రచనలతో కథకులు ముందుకు రావాలని ఆకాంక్షించారు. ఇదే సందర్భంలో ఈ తరం తెలుగు భాషకే దూరమవుతోందని , మన రచనలను చదివేదెవరు అనే ఆవేదన కలుగుతోందన్నారు. అందుకే మన భాషను నిలబెట్టుకునేందుకు రచయితలు ముందుకు రావాలని సూచించారు. ఈ సభలో సమన్విత కార్యదర్శి శాంతి శ్రీ, సహాయ కార్యదర్శులు వౌరప్రసాద్, పద్మ వడ్లమూడి, లక్ష్మి, ఆంధ్రా ఆర్ట్స్ అకాడమీ చైర్మన్ గోళ్ల నారాయణరావు తదితరులు పాల్గొన్నారు. సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఆర్.రఘు,శీలం నారాయణరావు, కరీముల్లా ,రావూరి రమేష్, కేశవ, ఐద్వా జిల్లా కార్యదర్శి జ్యోతి, మేరి తదితరులు కార్యక్రమం విజయవంతానికి సహకరించారు.

సర్టిఫికెట్‌ను అందజేస్తున్న నిర్వాహకులు

మట్టి ఖర్చులకు ఆర్థిక సహాయం

ప్రజాశక్తి-చల్లపల్లి

చల్లపల్లి మండలం మంగళాపురం పిఏసిఎస్‌లో సభ్యత్వం కలిగి ఇటీవల మరణించిన కొలుసు గోవిందరాజులు మట్టి ఖర్చుల నిమిత్తం రూ.10 వేలు ఆయన భార్య కొలుసు విజయలక్ష్మికి మంగళాపురం పిఏసిఎస్ చైర్‌పర్సన్ పేరం నాగిరెడ్డి, గ్రామ సర్పంచ్ డొక్కు నాగేశ్వరరావు, ఆ సంఘ సీఈఓ చంద్ర రవికుమార్ ఆమె స్వగృహం వద్ద ఆదివారం అందజేశారు.

ఆర్థిక సహాయాన్ని అందజేస్తున్న నాగిరెడ్డి, నాగేశ్వరరావు, రవికుమార్

పశ్చిమలో ప్రభుత్వ డిగ్రీ కాలేజీ ఏర్పాటు చేయాలి

రౌండ్‌టేబుల్ సమావేశంలో పలువురు డిమాండ్

ప్రజాశక్తి-వన్‌టౌన్: విజయవాడ పశ్చిమ నియోజకవర్గంలో ప్రభుత్వ డిగ్రీ కాలేజీ ఏర్పాటు చేయాలని పలువురు వక్తలు డిమాండ్ చేశారు. విజయవాడ పశ్చిమ నగరంలో ప్రభుత్వ డిగ్రీ కాలేజీ ఏర్పాటు అంశంపై ప్రభుత్వ డిగ్రీ కాలేజీ సాధన సమితి ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం మోటూరు హనుమంతరావు శ్రామిక భవన్‌లో ఆదివారం జరిగింది. ఈ సమావేశంలో ఎస్‌ఎఫ్‌ఐ ఎన్‌టిఆర్ జిల్లా కార్యదర్శి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి నియోజక కేంద్రానికి డిగ్రీ కాలేజీని ఏర్పాటు చేస్తామని ఎన్నికల్లో హామీనిచ్చారని, ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి నాలుగేళ్లు కావస్తున్నా కాలేజీల నిర్మాణం కాలేదని అన్నారు. పేద విద్యార్థులు ప్రైవేటు, కార్పొరేటర్ కాలేజీలో విద్యను అభ్యసించాలంటే అధిక ఫీజులు చెల్లించలేక అనేక ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. అన్ని నియోజకవర్గ కేంద్రాలలో డిగ్రీ, జూనియర్ కాలేజీలు ఏర్పాటు చేయాలి, పశ్చిమ నియోజకవర్గంలో డిగ్రీ కాలేజీని తప్పకుండా ఏర్పాటుచేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో అందరినీ కలుపుకుని ఉద్యమం చేపడతామని హెచ్చరించారు. కెబిఎన్ కాలేజీకి చెందిన హేమచంద్రరావు మాట్లాడుతూ చాలా మంది వ్యయ ప్రయాసల కోర్చి ఎక్కడో దూరంలో ఉన్న ఎస్ఆర్ఆర్ ప్రభుత్వ కాలేజీకి వెళ్లి విద్యను అభ్యసిస్తున్నారని తెలిపారు. నేడు పెరిగిన జనాభాను బట్టి పశ్చిమ నియోజకవర్గంలో డిగ్రీ కాలేజీ ఏర్పాటు చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. కెవిపిఎస్ నగర కార్యదర్శి మోజెస్ మాట్లాడుతూ ప్రభుత్వ అభివృద్ధిలో భాగంగా పశ్చిమ నియోజకవర్గానికి ప్రభుత్వ డిగ్రీ కాలేజీని ఏర్పాటు చేయాలని, దీనికి ప్రభుత్వం ముందుకు రావాలని కోరారు. 50వ డివిజన్ కార్పొరేటర్ బోయి సత్యబాబు మాట్లాడుతూ విద్యాధరపురం ఖాళీ స్థలంలో జూనియర్, డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయడం ద్వారా అందరికీ విద్యను అందించినట్లు అవుతుందని తెలిపారు. పౌర సంక్షేమ సంఘం నగర నాయకులు సూర్యనారాయణ మాట్లాడుతూ పశ్చిమ నియోజకవర్గానికి చెందిన ఎమ్మెల్యే వెలంపల్లి శ్రీనివాసరావు దేవాలయాల నిర్మానానికి నిధులు కేటాయించారు, కానీ దేవాలయం లాంటి డిగ్రీ కళాశాల నిర్మాణానికి ఎందుకు వెనకడుగు వేస్తున్నారో చెప్పాలని ప్రశ్నించారు. ఈ సమావేశంలో ఐద్వా పశ్చిమ సిటీ కార్యదర్శి గాదె ఆదిలక్ష్మి, విశ్రాంత పోస్టుమాస్టర్ కామేశ్వరరావు, ప్రముఖ న్యాయవాది సంపర శ్రీనివాసరావు మాట్లాడారు.

ప్రసంగిస్తున్న ఎస్‌ఎఫ్‌ఐ ఎన్‌టిఆర్ జిల్లా కార్యదర్శి వెంకటేశ్వరరావు

విద్యార్థులకు సత్కారం

ప్రజాశక్తి-ఇబ్రహీంపట్నం: ఇబ్రహీంపట్నం ప్రెస్ క్లబ్ 3వ వార్షికోత్సవ వేడుకలు ప్రెస్‌క్లబ్ కార్యాలయంలో ఆదివారం జరిగాయి. ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడు హాఫిజ్ ఖాద్రీ అధ్యక్షతన జరిగిన వేడుకల్లో పదో తరగతిలో ప్రభుత్వ పాఠశాలలో చదివి ప్రతిభ కనబరిచిన విద్యార్థులను ఘనంగా సత్కరించారు. అనంతరం ప్రెస్ క్లబ్ సభ్యులకు మొక్కలు పంపిణీ చేశారు. 40 సంవత్సరాలుగా జర్నలిస్ట్ వత్తిలో సేవలందిస్తున్న సీనియర్ పాత్రికేయులు మన్నే నాగేశ్వరరావు, పిన్నిక గిరికుమార్‌లను ఘనంగా సత్కరించారు.

నూతన కమిటీ ఎన్నిక

ప్రజాశక్తి-వన్‌టౌన్: ఊర్మిళానగర్‌లోని శ్రీ దుర్గామల్లేశ్వర యండూరి రామలింగేశ్వరరావు ఇంగ్లీష్ మీడియం హైస్కూల్‌కి అధ్యక్షులుగా కొనకళ్ల విద్యాధరరావు, ఉపాధ్యక్షులుగా తునుగుంట్ల శ్రీనివాస్, నాగండ్ల పూర్ణచంద్రరావు, కరస్పాండెంట్, కార్యదర్శి యండూరి శివకష్ణ కిషోర్, సహాయ కార్యదర్శిగా బుర్ర మల్లేశ్వరరావు ఆదివారం ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో పలువురు పాల్గొని పాఠశాలకు ఎన్నికైన నూతన కమిటీకి శుభాకాంక్షలు, అభినందనలు తెలిపారు.

మొదటిపేజీ తరువాయి

మర్సకట్లకు కన్నీటి వీడ్కోలు

గౌరవాధ్యక్షులు బాలాజీనాయర్, సిపిఎం సీనియర్ నాయకులు గుళ్లపల్లి వెంకట రత్నం తీవ్ర సంతాపం తెలిపారు. ప్రభాకరరావు భౌతికకాయంపై ఎర్రజెండా కప్పి ఘనంగా నివాళులర్పించారు. సిపిఎం గంపలగూడెం, ఎ.కొండూరు, తిరువూరు, మైలవరం, విస్సన్నపేట మండలాల కార్యదర్శులు గువ్వల సీతారామిరెడ్డి, జెట్టి వెంకటేశ్వ రరావు, సాంబారు వెంకటేశ్వర్లు, రావూరి రమేష్, వి.నాగరాజు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, సుందర రయ్య కాలనీ శాఖా సభ్యులు నివాళులర్పించారు. ప్రభాకరరావు మత దేహానికి సిఐటి యు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్.సి హె.శ్రీనివాస్, ఉపాధ్యక్షులు సుప్రజ, టిడిపి నాయకులు సంకురాత్రి జనార్థనరావు, వాసం మునియ్య, వైసిపి నాయకులు కాలసాని నాగేశ్వరరావు, మోదుగు ప్రసాద్, ఎమ్మెల్యే పిఎ డి.రాంబాబు, సీపీఐ నాయకులు నాగు ల్ మీరా, కె.సుందరరావు, ఎం.ఉద య్, కాంగ్రెస్ పార్టీ నాయకులు పల్లె పాటి శ్రీనివాస రావు, జీవన్ బాబు, లక్ష్మీదాసు, ఎంఆర్ పిఎస్ నాయకులు ఎం.గోపాల్, కె.ప్రసన్న, ఎం.మల్లేష్, యుటీఎఫ్ నాయకులు పి.శీనయ్య, భరతకుమారి, పి.శోభన్ బాబు, బి.ప్ర మీలా, జెవివి నాయకులు ఎల్.గం గాధర్, ఎం.హరికృష్ణ, ఐద్వా నాయకు లు కుమారి, భారతి, టి.శాంత కుమారి, సిపిఎం సీనియర్ రాజారావు, చెరుకు వీరారెడ్డి, మద్దిరెడ్డి వెంకటరెడ్డి, వజ్రాల వెంకటరెడ్డి, మేకల జ్ఞాన రత్నం, ఎపి నాల్గోతరగతి ఉద్యోగుల సంఘం ప్రధాన కార్యదర్శి ఎండి రఫీ, ప్రజా సంఘాల నాయకులు నివాళులర్పించారు.

గన్నవరం : ప్రభాకర్ భౌతికకాయాన్ని ఎన్నారై ఆసుపత్రిలో సిపిఎం జిల్లా కార్యదర్శి వై.నరసింహారావు, గన్నవరం మండల పార్టీ నాయకులు అనుమోలు వెంకటేశ్వరరావు సందర్శించి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా నరసింహారావు మాట్లాడుతూ ప్రభాకర్ విద్యార్థి నాయకుడిగా తన ఉద్యమ ప్రస్థానం ప్రారంభించారన్నారు. తిరువూరు, విస్సన్నపేట మండలాల్లో పార్టీ అభివృద్ధికి ఎనలేని కషి చేశారన్నారు. వ్యవసాయ కార్మిక సంఘం నిర్మాణంలో కీలక పాత్ర పోషించారన్నారు. విస్సన్నపేట జెడ్పీటీసీగా ప్రజలకు సేవలు అందించారని గుర్తుచేశారు. ప్రభాకరరావు మృతి జిల్లా ఉద్యమానికి తీరని లోటని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శివర్గసభ్యులు ఆర్.రఘు ఉన్నారు.

విజయవాడ ఖ్యాతిని పెంచాలి

వాలీబాల్, హ్యాండ్‌బాల్, సపక్ తక్రా, స్వాష్, వెయిట్ లిఫ్టింగ్, స్కేటింగ్, చెస్, స్విమ్మింగ్, బేస్ బాల్, టెన్నిస్ క్రీడాకారులు ఈ రన్‌లో ఉత్సాహంగా పాల్గొన్నారు. బిషప్ అజరయ్య స్కూల్ విద్యార్థుల ఎన్‌సిసి బ్యాండ్ వాయిద్యాలు రన్‌కు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. పలువురు జాతీయ క్రీడాకారులు ఒలింపిక్ జ్యోతిని వెలిగించారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి కష్ణాజిల్లా ఒలింపిక్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు ఎన్.బ్రహ్మాజీ, పి.పద్మజబాల, ఉపాధ్యక్షులు కె.రాజేంద్రప్రసాద్, సహాయ కార్యదర్శులు పి.సత్యనారాయణ రాజు, ఎ.వి.రాజు, అసోసియేట్ సహాయ కార్యదర్శి సులోచన, సభ్యులు గౌరీ శంకర్, ఎండి కాజా కరీం, తాతినేని శ్రీనివాసరావు, జి.రవిశంకర్ పాల్గొన్నారు.

ఖరీఫ్ పంటల సాగుకు కార్యాచరణ

వినియోగం జరుగుతోంది. ఇప్పటికే 51, 335 టన్నుల ఎరువులు అందుబాటులో ఉన్నాయి. ఎరువులు రైతుభరోసా కేంద్రాలు, మార్క్‌ఫెడ్ గోదాముల్లోనూ, హోల్‌సేల్, రిటైల్ డీలర్ల వద్ద అందుబాటులో ఉన్నాయి.

ప్రశ్న: పంటల పెట్టుబడికి బ్యాంకులకు రుణ లక్ష్యాలు నిర్ణయించారా?

జ: ఈ ఖరీఫ్, రబీ సీజన్లకు రూ. 7,539 కోట్లను పంట పెట్టుబడికి, దీర్ఘకాలిక రుణాలుగా అందజేయాలని లక్ష్యంగా నిర్ణయించాం. ఖరీఫ్‌లో రూ. 3,167 కోట్లు, రబీలో రూ. 1, 318.9 కోట్లు పంట రుణాలు బ్యాంకుల ద్వారా మంజూరవుతాయి. మరో రూ. 2,111.60 కోట్లు ఖరీప్‌లో, రూ. 945. 02 కోట్లు రబీలో దీర్ఘకాలిక రుణాలుగా అందజేయాలని నిర్ణయించాం. రైతులకు, కౌలు రైతులకు పంట రుణాలు సకాలంలో అందించాలని బ్యాంకర్లకు సూచించాం.

ప్రశ్న: కౌలు రైతులకు సిసిఆర్‌సిల మంజూరు ప్రక్రియ పూర్తయిందా?

జ: క్రాప్ కల్టివేషన్ రైట్ కార్డ్సు (పంట సాగు హక్కు పత్రాలు, సిసిఆర్‌సి) మంజూరు ప్రక్రియ జిల్లాలో ఇంకా కొనసాగుతోంది. ఈ ఏడాది మొత్తం 52, 510 సిసిఆర్‌సిలు ఇవ్వాలని లక్ష్యంగా పెట్టుకున్నాం. రెవెన్యూ అధికారులు, వ్యవసాయ అధికారులు సమన్వయంతో గ్రామ సభలు నిర్వహించి సిసిఆర్‌సిలు మంజూరు చేస్తున్నాం. ఇప్పటికి 23, 450 కార్డులు పంపిణీ చేశాం. త్వరలోనే మిగిలిన కౌలు రైతులకు సిసిఆర్‌సిలు ఇస్తాం.

ప్రశ్న: భూ సార పరీక్షలు నిర్వహించారా?

జ: భూ సార పరీక్షలు ఆధారంగా ఎరువులు వినియోగించినప్పుడే నాణ్యమైన, అధిక పంట దిగుబడులు సాధించగలం, ఈ ఏడాది భూ సార పరీక్షలకు 24, 160 మట్టి శ్యాంపిళ్లను సేకరించాలని లక్ష్యంగా పెట్టుకున్నాం. ఖరీఫ్‌లో 10వేల నమూనాలు సేకరించాల్సి ఉండగా ఇప్పటికే 8000 నమూనాలు సేకరించి ప్రయోగశాలకు పంపించాం. భూసార పరీక్షల నివేదికల ఆధారంగా ఆయా ప్రాంతాల్లోని ఎరువులు ఏ మోతాదులో వినియోగించాలో వ్యవసాయ అధికారులు రైతులకు సూచిస్తారు. వ్యవసాయాధికారుల సిఫార్సు మేరకు ఎరువులు వినియోగించడం ద్వారా రైతులు అధిక పంట దిగుబడులు సాధించొచ్చు.

ప్రశ్న: పొలం బడి కార్యక్రమాలు నిర్వహిస్తున్నారా?

జ: పంటల సాగులో మేలైన యాజమాన్య పద్ధతులపై రైతులకు అవగాహనకు పొలంబడి కార్యక్రమాలు ఉపయోగపడతాయి. రసాయన ఎరువులు, పురుగుమందుల వినియోగం తగ్గించడం ద్వారా పంటసాగులో ఖర్చులు తగ్గించుకునేందుకు ఈ పొలండులు రైతులకు దోహదపడతాయి. ఖరీఫ్‌లో జిల్లాలోని 125 గ్రామాల్లో పొలంబడి కార్యక్రమాలు నిర్వహించాలని నిర్ణయించాం.

ప్రశ్న: ఈ క్రాఫ్ నమోదు ఎప్పటి నుంచి జరుగుతుంది?

జ: ఆర్‌బికెల ద్వారా ధాన్యం విక్రయించి మద్దతు ధర పొందడానికి ప్రతి ఒక్క రైతు తాము సాగు చేసిన పంట వివరాలను ఈ క్రాప్‌లో నమోదు చేయించాలి. ఇ కెవైసి చేయాలి. ప్రతి ఎకరా ఈ క్రాప్ బుకింగ్ చేసేందుకు చర్యలు చేపడతున్నాం. ఈ క్రాప్ బుకింగ్ జులై ఒకటో తేదీ నుంచి ప్రారంభిస్తాం. దీనికి క్షేత్రస్థాయి సిబ్బందిని అప్రమత్తం చేస్తున్నాం.

నిలిచిపోయిన నిధులు

10 మొక్కలను కూడా పెంచలేదు.

2020లో ఇబ్రహీంపట్నంలో వనమహోత్సవాన్ని ప్రారంభించిన సిఎం

వనం-మనం, జగన్న పచ్చతోరణం పేరుతో 71వ వనమహోత్సవాన్ని 2020 జులై 22న నాటి ఇబ్రహీంపట్నం గాజులపేటలో ప్రారంభించారు. సుమారు 20 కోట్ల మొక్కలను రాష్ట్ర వ్యాప్తంగా నాటేందుకు శ్రీకారం చుట్టారు. విధిగా ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని కోరారు. అంతేకాకుండా మంత్రులు, ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులు, అధికారులతో ప్రతిజ్ఞ కూడా చేయించారు. ఆ తర్వాత మూలనపడింది.

దుర్గమ్మకు ఆషాడం సారె సమర్పణ

ప్రజాశక్తి-వన్‌టౌన్: దుర్గమ్మకు పలువురు సారె సమర్పించటానికి ఆదివారం తరలివచ్చారు. ఆషాడ మాసం సందర్భంగా ఆలయ ట్రస్ట్ బోర్డు సభ్యులు అనుమోలు ఉదయలక్ష్మి, సత్తెనపల్లి నుండి త్రిశక్తి దుర్గా పీఠం నుండి ప్రి హనుమత్ స్వామి వారి బందం, కష్ణలంక నుండి గంగానమ్మ మహిళా భక్త బందం 250 మంది, విజయవాడ నుండి ఎన్ వరలక్ష్మి బందం 250 మంది, ఎస్.ప్రసాద్, విజయవాడ వారి బందం 100 మంది, నాగలక్ష్మి, కృష్ణలంక నుండి 50 మంది మరియు వివిధ ప్రాంతాలకు చెందిన బందాల వారు కలిపి మొత్తం 1400 మంది సారె సమర్పించారు. దుర్గమ్మను భీమవరం జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి, కె.హైమావతి ఆదివారం దర్శించుకున్నారు. ఆలయ ఇఒ దర్బముళ్ల భ్రమరాంబ ఆలయ మర్యాదలతో వారికి స్వాగతం పలికి అమ్మవారి దర్శనం కల్పించారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ బోర్డు సభ్యులు కట్టా సత్తయ్య, బచ్చు మాధవీకష్ణ పాల్గొన్నారు.

ప్రకటన

ఇందుమూలముగా నాక్లయింటు అయిన శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, **కల్లూరు బ్రాంచి** వారు ఇచ్చిన బొగట్టా ప్రకారం యావన్మందికి తెలుపునది. ఈ క్రింది షెడ్యూలు చూపిన స్థిరాస్తిని రిజిష్టర్ తనఖా చేయించుకొని **సలికిటి ఇమ్మానియేలు** S/o: ప్రసాదరావు, **వయస్సు :** 41సం||లు, **వృత్తి :** వ్యవసాయం, **నివాసం :** ఇ.నెం. 29-250, కొండపల్లి గ్రామం, ఇబ్రహింపట్నం మండలం, NTR జిల్లా (old కృష్ణాజిల్లా), ఆంధ్రప్రదేశ్ గారికి ఋణం ఇచ్చుటకు నిర్ణయించుకున్నారు. కావున సదరు వ్యవహారమునకు సంబంధించి సదరు షెడ్యూల్ స్థిరాస్తిపై ఎవరికైననూ ఎటువంటి జప్తులు చార్జీలు, క్లెయిములు, తనఖాలు అగ్రిమెంట్‌లు, కోర్టు వివాదములు తదితర అభ్యంతరములు ఉన్నయెడల నేటి నుండి 5 రోజులలో ఈ క్రింద చూపిన చిరునామాకు వ్రాతపూర్వకముగా తెలియజేయగలరు. తదుపరి వచ్చు అభ్యంతరములకు నా క్లయింటు బాధ్యులు కారు.

షెడ్యూలు ఆస్తి :

NTR జిల్లా (Old కృష్ణా జిల్లా), ఆంధ్రప్రదేశ్, ఇబ్రహింపట్నం సబ్ రిజిస్ట్రారు యిలాకా ఇబ్రహింపట్నం మండలంలోని కొండపల్లి గ్రామపంచాయితీ ఏరియలో చేరిన విస్తీర్ణము : 65.09 చ||గ||, **డాక్యుమెంట్ నెం.1083/2014**, కొండపల్లి గ్రామ సర్వే నెం. 339/3రు దాఖలాపైన తెలిపి న విధముగా నాకు హక్కు కలిగి మీకు విక్రయించ మీ స్వాధీన పనరిచి స్థలమునకు హద్దులు : **తూర్పు :** పంచాయితీ రోడ్డు, **పడమర :** లోగడ సలికిటి లక్ష్మణరావు విక్రయించిన ఆస్తి, **దక్షిణము :** మనుమాల రామ్ రాబర్ట్ జెట్టి కోటయ్య వగైరాల ఆస్థి, **ఉత్తరం :** తూమేటి జానేశు గారి ఆస్థి.

పలివెల గణేష్‌బాబు
అడ్వకేట్, కొత్తగూడెం సెల్ : 9849246278

ప్రకటన

ఇందుమూలముగా నాక్లయింటు అయిన శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, **కల్లూరు బ్రాంచి** వారు ఇచ్చిన బొగట్టా ప్రకారం యావన్మందికి తెలుపునది. ఈ క్రింది షెడ్యూలు చూపిన స్థిరాస్తిని రిజిష్టర్ తనఖా చేయించుకొని **సలికిటి తిరుపతమ్మ** W/o: ఏసురత్నం, **వయస్సు :**46సం||లు, **వృత్తి :** గృహిణి, **నివాసం :** ఇ.నెం. 29-251, RCM న్యూ కాలనీ, కొండపల్లి గ్రామం, ఇబ్రహింపట్నం మండలం, NTR జిల్లా (old కృష్ణాజిల్లా), ఆంధ్రప్రదేశ్ గారికి ఋణం ఇచ్చుటకు నిర్ణయించుకున్నారు. కావున సదరు వ్యవహారమునకు సంబంధించి సదరు షెడ్యూల్ స్థిరాస్తిపై ఎవరికైననూ ఎటువంటి జప్తులు చార్జీలు, క్లెయిములు, తనఖాలు అగ్రిమెంట్‌లు, కోర్టు వివాదములు తదితర అభ్యంతరములు ఉన్నయెడల నేటి నుండి 5 రోజులలో ఈ క్రింద చూపిన చిరునామాకు వ్రాతపూర్వకముగా తెలియజేయగలరు. తదుపరి వచ్చు అభ్యంతరములకు నా క్లయింటు బాధ్యులు కారు.

షెడ్యూలు ఆస్తి :

NTR జిల్లా (Old కృష్ణా జిల్లా), ఆంధ్రప్రదేశ్, ఇబ్రహింపట్నం సబ్ రిజిస్ట్రారు యిలాకా ఇబ్రహింపట్నం మండలంలోని కొండపల్లి గ్రామపంచాయితీ ఏరియలో చేరిన విస్తీర్ణము : 192.77 చ||గ||, **డాక్యుమెంట్ నెం.871/2013**, కొండపల్లి గ్రామ సర్వే నెం. 385/3, దాఖలాపైన తెలిపి న విధముగా నాకు హక్కు కలిగి మీకు విక్రయించ మీ స్వాధీన పనరిచి స్థలమునకు హద్దులు : **తూర్పు :** ఉయ్యాల బాబురావు గారి భూమి, **పడమర :** పుంతదారి, **దక్షిణము :** ప్లాటు నెం. 8 దాఖలా ముక్కు ప్రసాదరావు గారి ఆస్థి, **ఉత్తరం :** ప్లాట్ నెం.6 దాఖలా ఏమిశెట్టి అనిల్‌కుమార్ గారి ఆస్థి.

పలివెల గణేష్‌బాబు
అడ్వకేట్, కొత్తగూడెం సెల్ : 9849246278

సబ్ జూనియర్

బాల బాలికల జట్లు ఎంపిక

ప్రజాశక్తి-గన్నవరం

జులై నెల 1, 2 తేదీల్లో తూర్పు గోదావరి జిల్లా తునిలో జరగబోయే ఆంధ్రప్రదేశ్ అంతర్ జిల్లాల ఆట్యాపాట్లా ఛాంపియన్ షిప్‌లో పాల్గొనబోయే ఉమ్మడి కృష్ణాజిల్లాల జట్లను ఎంపిక చేసినట్లు జిల్లా ఆట్యా పాట్య సంఘం సమన్వయకర్త డి. నాగరాజు తెలిపారు. ఆదివారం గన్నవరం బాలుర ఉన్నత పాఠశాల క్రీడా ప్రాంగణంలో జిల్లా ఎంపిక కార్యక్రమం పూర్తి చేసినట్లు చెప్పారు. ఈ ఎంపికలకు సీనియర్ వ్యాయామ ఉపాధ్యాయులు పి.రవీంద్ర (గొల్లపల్లి), వ్యాయామ ఉపాధ్యాయులు కె.టాన్యాగిరి (వేలేరు), ఎన్.శ్రీదేవి(కేసరపల్లి), ఎస్‌కె గౌస్య(నిడమానూరు), బి.శాంతికిరణ్ (సూరంపల్లి), పి.శ్రీనివాసరావు (అత్కూరు), టి.స్వామి (తెలప్రోలు) పాల్గొన్నారు. బాలుర విభాగంలో ఎం.దిల్సన్, ఎం.మహేష్ డి.ధనుష్, పి.విజ్వల్ కీర్తన్, ఎస్‌టి 'అంథోనిస్ స్కూల్ (అత్కూర్), కె.సిద్దార్థ ఎస్.మోక్షజ్ఞ (ఫ్రంక్) స్కూల్, ఎస్కె.సోను, టి.వినీత్, ఎం.రాజేష్ (నలంద)స్కూల్, జి.విజయకుమార్, బి.కిరణ్, జి.మణికంఠ (గొల్లపల్లి), బాలికల విభాగంలో ఎం.ముక్లీత ఎస్‌టి (అంథోనిస్)స్కూల్, ఎస్‌కె.పర్వీన్ (గన్నవరం), వి.శ్రావ్య, వి.రిషిత, కె.ప్రియాంకసాయి (ఫ్రాంక్), జి.నవ్య, జి.పూజిత, పి.భాను, ఎం.కీర్తన, ఇ.జయశ్రీ, అనూష, జి.జాహ్నవి (గొల్లపల్లి) ఎంపికయ్యారు.

20 వేల మంది యాత్రికుల పూజలు

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు

జిల్లాలో ప్రసిద్ధిగాంచిన వేమవరం గ్రామంలోని శ్రీ కొండాలమ్మ అమ్మవారి దర్శనానికి ఆదివారం అధిక సంఖ్యలో

యాత్రికులు హాజరై దర్శనం చేసుకున్నట్లు ఆలయ కార్య నిర్వహణ అధికారి కానూరి సురేష్ బాబు తెలిపారు. వివిధ ప్రాంతాల నుండి సుమారు 20వేల మంది భక్తులు అమ్మవారిని దర్శించుకుని అమ్మవారికి పాల పొంగళ్ళు సమర్పించి మొక్కుబడులను తీర్చుకురని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ శేషం గోపి, సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజల వద్దకే ప్రభుత్వ సేవలు : ఎంపిడిఒ

ప్రజాశక్తి-ఉంగుటూరు (గన్నవరం)

రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ఆదివారం అముదాలపల్లి, గారపాడు, కొయ్య గూరపాడులో విజయవంతంగా స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. వాలంటీర్లు, సచివాలయ సిబ్బంది, అధికారులు, ప్రతి ఇంటికి వెళ్లి ప్రజలు సమస్యలు తెలుసుకున్నారు. ఎంపిడిఒ జి.ఎస్.శేషగిరిరావు అముదాలపల్లి వాలంటీర్లతో కలిసి ఇంటింటికీ వెళ్లారు. ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్నారు.

మాట్లాడుతున్న ఎంపిడిఒ శేషగిరిరావు

మంచి క్రీడాకారులను జాతికి అందించాలి

ప్రజాశక్తి-గన్నవరం

మంచి క్రీడాకారులను జాతికి అందించాలని ఉపాధి కల్పన అధికారి విక్టర్ బాబు అన్నారు. గన్నవరం మండలం దావాజీ గూడెం ఎస్వీ కళ్యాణమండపంలో నూతన ఆంధ్రప్రదేశ్ కబడ్డీ అసోసియేషన్ సమావేశం జరిగింది. అసోసియేషన్ నాయకులు డి.నాగరాజు అధ్యక్షత

వహించారు. విక్టర్ బాబు మాట్లాడుతూ కబడ్డీ క్రీడకు ఎంతో ప్రాచుర్యం ఉందన్నారు. అలాంటి ఆటలో జాతీయస్థాయిలో గుర్తింపు పొందిన క్రీడాకారులు లేకపోవడం బాధాకరమన్నారు. గ్రామీణ స్థాయిలో మంచి క్రీడాకారులను గుర్తించి తగిన శిక్షణ ఇస్తే జాతీయస్థాయిలో రాణించి ఆంధ్రప్రదేశ్ ప్రతిష్టను ఇనుమడింప చేస్తారని చెప్పారు. మంచి క్రీడాకారులను బయటకు తీసుకురావాల్సిన బాధ్యత సంఘాలపై ఉందన్నారు. న్యూ ఆంధ్ర ప్రదేశ్ కబడ్డీ అసోసియేషన్ నూతన అధ్యక్షులుగా ఎన్నికైన రాందాస్ మాట్లాడుతూ రాష్ట్రంలో అందరూ కలిసి కబడ్డీ అభివృద్ధికి కృషి చేద్దామన్నారు. వేరే సంఘాలు ఉన్నా వాటిని పట్టించుకోవద్దన్నారు. కొన్ని క్రీడా సంఘాల నాయకుల వ్యవహార శైలి వల్ల ఉత్తమ క్రీడాకారులు వెలుగులోకి రావడం లేదన్నారు. వారిచ్చిన సర్టిఫికెట్లతో ప్రభుత్వ ఉద్యోగాలు ఇవ్వడం లేదన్నారు. ఈ నూతన సంఘం ద్వారా భవిష్యత్ లో క్రీడాకారుల ఉన్నతికి పాటుపడతామన్నారు. సంఘం రాష్ట్ర నాయకులు నాగరాజు మాట్లాడుతూ.కేపీ రావు సారధ్యంలో ముందుకెళ్తామన్నారు. పిడిలు ట్యానా కుమారి, శ్రీదేవి, గౌసాని మాట్లాడుతూ సెలెక్షన్లలో ప్రతిభ ఉన్న వారికి ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. క్రీడాకారుల్లో గేమ్‌ను మాత్రమే చూడాలని ఈ నూతన సంఘం బాగా పని చేసి గ్రామీణ యువకులను ప్రోత్సా హించాలని సూచించారు. కబడ్డీని బతికించి జాతీయ స్థాయిలో ఆటకు గుర్తింపు తేవాలన్నారు. అనంతరం నూతన కార్యవర్గం వివరాలు ప్రకటించారు. న్యూ ఆంధ్ర ప్రదేశ్ కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షులుగా ఎల్.రాందాసు (ఏలూరుజిల్లా), ఉపాధ్యక్షులుగా ఏ.కాశి (బాపట్ల), కార్యదర్శిగా ఎస్కె కనకదుర్గ (కృష్ణాజిల్లా) ,జాయింట్ కార్యదర్శిగా డి.ప్రసాద్ (అనకాపల్లి), ఎన్.మనీషా (కృష్ణా), ఎగ్జిక్యూటివ్ మెంబర్లుగా పి.సూర్య కుమార్ (ఈస్ట్ గోదావరి), ఎం. జయలక్ష్మి (శ్రీకాకుళం) ఎన్నికయ్యారు. ఎన్నికల అధికారిగా చిప్పాడ చంద్రశేఖర్ వ్యవహరించారు.

మాట్లాడుతున్న ప్రదీప్‌కుమార్

చదువుతోనే ఉన్నత శిఖరాలు చేరుకోవచ్చు

దళిత విద్యార్థుల స్కాలర్‌షిప్‌ల పంపిణీలో ప్రదీప్‌కుమార్

ప్రజాశక్తి-గుడివాడ

ప్రతి దళిత విద్యార్థి కష్టపడి ఇష్టంతో చదివితే ఉన్నత శిఖారాలు అదురోహించొచ్చునని అప్పుడు పేద దళితులకు సహాయం అందించి అంబేద్కర్ వారసులు అవుతారని రాష్ట్ర ప్రిన్సిపల్ చీఫ్ కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్టు ఎన్.ప్రదీప్‌కుమార్ అన్నారు. శనివారం రాత్రి స్థానిక ఐఎంఎ ఎదురుగా ఉన్న ఘంటసాల ఫంక్షన్ హాలులో మాజీ ఐఎఫ్ఎస్ అధికారి కాకొల్లు భస్మాకరరావు ఆధ్వర్యంలో ప్రభుత్వ, ఎయిడెడ్ పాఠశాలలో 10వ తరగతిలో అత్యధిక మార్కులు సాధించిన 25 మంది ఎస్సీ విద్యార్థినీ విద్యార్థులకు నగదు పురస్కారాలను అందజేశారు. ముఖ్య అతిధులుగా మాజీ జనరల్ పోలీసు డైరెక్టర్ టి.సునీల్‌కుమార్, ఎమ్మెల్యే కైలే అనిల్, మాజీ రాష్ట్ర కమిషనర్ ఆఫ్ ఇన్‌కాంట్యాక్స్ ఉప్పులేటి దేవిప్రసాద్, మాజీ ఐఎఫ్ఎస్ జూపూడి ప్రసాద్, తాహాశీల్థార్ డెక్క రాజలక్ష్మి, అసిసెంట్ సివిల్ సర్జన్ డాక్టర్ టి.సూదేష్‌బాబులతో కలసి ప్రదీప్‌కుమార్ మాట్లాడారు. దేశానికి తన మేథస్సు ద్వారా సేవలందించిన అంబేద్కర్‌ను ఆదర్శంగా తీసుకుని విద్యార్థులు ఉన్నత విద్యను అభ్యసించి ఉన్నత శిఖరాలు అధిరోహించాలన్నారు. జై భీమ్ ఎస్సీ వెల్ఫేర్ సొసైటీ కృష్ణాజిల్లా ఆధ్వర్యంలో మున్సిపల్,ఎయిడెడ్ పాఠశాలల్లో 10వ తరగతిలో అత్యధిక మార్కులు సాధించిన 25 మంది ఎస్సీ విద్యార్థినీ విద్యార్థులకు నగదు పురస్కారాలు అందించటం గొప్ప విషయమన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం గౌరవ అధ్యక్షులు ప్రత్తిపాటి అద్భుతరావు, అధ్యక్షులు కోడూరు కృష్ణారావు, జనరల్ సెక్రటరీ ఉప్పులేటి రారాజు, కోశాధికారి సింగవరపు మల్లికార్జునరావు, బండి గోవర్ధనరావు, కొత్తూరి విజయ్‌కుమార్, ప్రియనాథుడు, రేమల్లి నీలాకాంత్(పసి), దారం ఉపేంద్ర, సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

రచయితగా మంచి పేరు గడించాలి

అవనిగడ్డ : జగదేకవీరుడు అతిలోక సుందరి పార్ట్ 2 రచయిత మచిలీపట్నం వాస్తవ్యులు బత్తిన అగస్తీశ్వర రావు నటుడిగా గొప్ప రచయితగా పేరుపొందాలని మాజీ ఉపసభాపతి మండలి బుద్ధ ప్రసాద్ ప్రశంసించారు. ఆదివారం అవనిగడ్డ గాంధీ క్షేత్రంలో అగస్తీశ్వరరావు రాసిన జగదేకవీరుడు అతిలోకసుందరి తెలుగు సినిమా నవలను బుద్ధ ప్రసాద్ ఆవిష్కరించారు. ఈకార్యక్రమంలో అష్టవదాని పాలపర్తి శ్యామలానంద ప్రసాద్, టిడిపి జిల్లా ఉపాధ్యక్షులు మండలి వెంకట్రావు, టిడిపి ప్రచార కమిటీ కార్యదర్శి పి.వి.పణికుమార్, చల్లపల్లి లక్ష్మణరావు, కళ్యాణ్ పాల్గొన్నారు.

మజ్జిగ పంపిణీ అభినందనీయం: డాక్టర్ గురవారెడ్డి

ప్రజాశక్తి-చల్లపల్లి

వేసవిలో ప్రజల దాహార్తిని తీర్చేలా మజ్జిగ పంపిణీ చేయటం.మరియు77 రోజుల పాటు నిర్వహించటం అభినందనీయమని హైదరాబాద్ హైదరాబాదుకు చెందిన సన్ షైన్ హాస్పిటల్స్ ఎండీ డాక్టర్ ఏ.వీ.గురవారెడ్డి అన్నారు. స్వచ్ఛ చల్లపల్లి, యార్లగడ్డ శివరామ ప్రసాద్ జూనియర్ కళాశాల పూర్వ విద్యార్థుల అసోసియేషన్ సంయుక్త ఆధ్వర్యంలో గంగులవారి పాలెం

మజ్జిగ పంపిణీని ప్రారంభిస్తున్న డాక్టర్ గురవారెడ్డి

రోడ్డులోని గస్తీ గది వద్ద ప్రారంభించిన మజ్జిగ పంపిణీ ఆదివారంతో ముగిసింది. చివరి రోజైన 77వ రోజు మజ్జిగ పంపిణీ కార్యక్రమంలో డాక్టర్ గురవారెడ్డి పాల్గొన్నారు. స్వచ్ఛ చల్లపల్లి సారథులు డాక్టర్ డీఆర్కే.ప్రసాద్,డాక్టర్ పద్మావతిల ప్రోత్సాహంతో 77రోజులు మజ్జిగ పంపిణీ చేసిన నిర్వాహకులు, కార్యకర్తలు, సహకరించిన దాతలను అభినందించారు. చివరి రోజు ఎస్.ఆర్.వైఎస్.పీ జూనియర్ కళాశాల పూర్వ విద్యార్థులు, రాజ్యలక్ష్మి ట్యుటోరియల్స్ రాయపాటి పార్థసారథి, మోహన్ మాస్టార్ల శిష్యులు సహకారం అందించారు. స్వచ్ఛ కార్యకర్త ప్రాతూరి ఉదయ శంకర శాస్త్రి, బాల దుర్గా రామ ప్రసాద్ (బీడీఆర్) పర్యవేక్షణలో స్వచ్ఛ కార్యకర్తలు, విశ్రాంత ప్రిన్సిపాల్ టి.సాంబశివరావు, పూర్వ విద్యార్థులు డాక్టర్ మాలెంపాటి గోపాలకష్ణయ్య, పైడిపాముల కృష్ణకుమారి (సర్పంచ్), నడకుదురు లీలాబ్రహ్మేంద్ర, జిలానీ, తూము వెంకటేశ్వరరావు (డీఆర్వో సీసీ), దేసు మాధురి, మెండు శ్రీను, రాయపాటి రాధాకృష్ణ, రాయపాటి విజయరమ, రాయపాటి మోహన్, కొర్రపాటి వీరసింహుడు, కస్తూరి, కె.విజయ్, ప్రభుత్వ ఉపాధ్యాయిని లంకె సుభాషిణి, పైడిపాముల రాజేంద్ర, మోర్ల శివ, ప్రభుత్వ ఉపాధ్యాయుడు పాగోలు దుర్గాప్రసాద్, బీఎస్ఎన్ఎల్ బాబూరావు, రాజు, వక్కలగడ్డ రామకృష్ణ, ఆర్ఎంపి శేషు, ట్రస్ట్ సిబ్బంది తదితరులు పాల్గొని సేవలు అందించారు. ప్రాతూరి శాస్త్రి తనయుడు, ఎన్నారై ప్రాతూరి శివరామకీష్ణ మజ్జిగ పంపిణీలో పాల్గొని సేవలు అందించారు.

సామాజిక సేవలు చేయటమే లక్ష్యం

దేవినేని ఆర్మీ, ఇంజనీర్ రావి సురేష్‌బాబు

పెనమలూరు : సామాజిక సేవా కార్యక్రమాలు చేయటమే లక్ష్యంగా నిరంతరం పనిచేస్తున్నామని దేవినేని ఆర్మీ లయన్ ఇంజనీర్. రావి సురేష్ అన్నారు. రావి సురేష్‌బాబు, గుమ్మడి.ప్రసాద్, మండవ ఉషారాణి ఆధ్వర్యంలో మచిలీపట్నంలోని శ్రీ వాసవి వృద్ధాశ్రమంలోని వృద్ధులకు వైద్య పరీక్షల నిమిత్తం క్యాంపు ఏర్పాటుచేశారు. అనంతరం వారికి బిస్కెట్లు, పండ్లు, దుస్తులు పంపిణీచేశారు. ఆర్థిక సహాయాన్ని కూడా అందజేశారు. వృద్ధులతో మాట్లాడి వారి ఆరోగ్య, యోగ క్షేమాలు తెలుసుకున్నారు. వారితో సరదాగా గడిపిన తరువాత అన్నదానం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా రావి సురేష్‌బాబు మాట్లాడుతూ వృద్ధులకు అండగా నిలవడం వారితో సమయం గడపటం చాలా హ్యాపీగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో వృద్ధాశ్రమం కమిటీ సభ్యులు టి.మల్లికార్జునరావు, డాక్టర్.యు.శ్రీనివాసరావు, కె.రాజేంద్ర ప్రసాద్,కే.నరేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

పండ్లు పంపిణీచేస్తున్న రావి సురేష్‌బాబు

ప్రకృతి వ్యవసాయంతో ఆరోగ్యవంతమైన జీవితం

రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్ శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ చిరంజీవిచౌదరి

మాట్లాడుతున్న స్పెషల్ చీఫ్ సెక్రటరీ చిరంజీవి

ప్రజాశక్తి-విజయవాడ

సమాజంలో ప్రతి మనిషి ఆరోగ్యంగా జీవించేందుకు ప్రకతితో మమేకమై పర్యావరణ పరిరక్షణలో భాగం కావాలని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్ శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ చిరంజీవి చౌదరి అన్నారు. మిద్దెపై వ్యవసాయం అనే అంశంపై వన్ ఎర్త్- వన్ లైఫ్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ఆదివారం కలెక్టరేట్‌లోని పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో అవగాహనా సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం నెలకొన్న కలుషిత వాతావరణం దష్ట్యా ప్రతి ఒక్కరు మనం తినే ఆహారం విషయంలో జాగ్రత్తలు పాటించాల్సిన అవసరం ఉందన్నారు. కూరగాయలు, ఆకుకూరలు, పండ్లు వంటివి నివసిస్తున్న భవనాలపైనే రసాయన రహితంగా పండించుకునేందుకు ఉన్న అవకాశాలను ప్రతిఒక్కరు తెలుసుకోవాలన్నారు. గతంలో ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ ఎస్. ఢిల్లీ రావు నగరాన్ని టెర్రస్ గార్డెన్ సిటీగా మార్చాలని ఒక సమావేశంలో చేసిన వ్యాఖ్యలను స్ఫూర్తిగా తీసుకొని ఎంతోమంది ఈ తరహా పంటలకు సిద్ధం కావడం అభినందనీయమన్నారు. ఇళ్లలో పెంచుకునేందుకు అనువైన కొన్ని విత్తనాల రకాలను సమావేశ అనంతరం పంపిణీ చేశారు. ఈ సమావేశంలో ఉద్యాన శాఖ సంయుక్త సంచాలకులు డాక్టర్ ఎం.జి.దేవమునిరెడ్డి, తుమ్మేటి రఘోత్తమరెడ్డి, జిల్లా ఉద్యాన శాఖ అధికారి బాలాజీ కుమార్, వన్ ఎర్త్ వన్ లైఫ్ స్వచ్ఛంద సంస్థ నిర్వాహకులు లీలా కుమారి, శ్యాం ప్రసాద్, సురేష్ పాల్గొన్నారు.

సామాజిక సేవలో పాల్గొనాలి

ప్రజాశక్తి-విజయవాడఅర్బన్: సామాజిక సేవా కార్యక్రమంలో భాగంగా పీపుల్స్ మ్యాక్ క్రెడిట్ సొసైటీ లిమిటెడ్ సంస్థ ఆధ్వర్యంలో విజయవాడ కనకదుర్గ ఫ్లైఓవర్ దగ్గర ఆదివారం అన్నదాన కార్యక్రమం జరిగింది. వందలాది మంది అన్నార్తులు వచ్చి పులిహోర, పెరుగన్నం, మంచినీళ్ల ప్యాకెట్లు అందుకొని ఇటువంటి మంచి కార్యక్రమం

చేసినందుకు ఆ సంస్థకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ట్రెజరర్ జ్యోత్స్న మాట్లాడుతూ ఈ సంస్థ సామాజిక సేవలో ఎప్పుడూ తన వంతు పాత్ర పోషిస్తూ ఉంటుందని, ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన శ్రీ మహాలక్ష్మీ యజ్ఞం కార్యక్రమంలో మజ్జిగ పంపిణీ, అంతే కాకుండా అనాధ బాలల విద్యా సంస్థకు కంప్యూటర్స్ మరియు ఇతర ఉపకరణాలు, బాలలకు వ్యాసరచన, డ్రాయింగ్ పోటీలు తదితర ఎన్నో కార్యక్రమాలు నిర్వహించారని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో సంస్థ సిఇఒ కె.కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

కామినేనిలో అత్యాధునిక చికిత్స

ప్రజాశక్తి-విజయవాడఅర్బన్: నగరంలోని కామినేని హాస్పటల్‌లో నెలలు నిండకముందే జన్మించిన శిశువుకు అత్యాధునిక వైద్యం అందించి ప్రాణాలు కాపాడినట్లు ఆసుపత్రి

వైద్యులు డాక్టర్ డి.శాంతి ప్రియ ఒక ప్రకటనలో తెలిపారు. పాలకొల్లుకు పచెందిన 32 సంవత్సరాల మహిళలకు గతంలో ఒకసారి అనివార్య కారణాల వల్ల అబార్షన్ అయ్యిందని రెండవసారి గర్భం దాల్చిన నేపథ్యంలో హైరిస్క్ ప్రెగ్నెన్సీగా పరిగణించి చికిత్స అందించినట్లు తెలిపారు. కామినేని బర్త్ కేర్ యూనిట్ వైద్యులు వైద్యం అందించినట్లు తెలిపారు. 9 వారాలు ముందుగా వెయ్యి గ్రాముల స్వల్ప బరువుతో పుట్టిన శిశువుకు తక్షణమో నియోనేటల్ అత్యవసర విభాగానికి తరలించి 20 రోజుల పాటు వైద్యం అందించినట్లు తెలిపారు. బిడ్డ ఎదుగుదలకు అన్ని జాగ్రత్తలు తీసుకున్నామని, ప్రస్తుతం తల్లి, బిడ్డ క్షేమంగా ఉన్నారని తెలిపారు. వైద్య సేవలు అందించిన వారిలో డాక్టర్ జి.మధురిక, డాక్టర్ అఖిల్ చిట్టూరి, డాక్టర్ సౌజన్య యలవర్తి, పలువురువైద్య సిబ్బంది పాల్గొన్నారు.

జనసేనతోనే రాజ్యాధికారం : పోతిన

ప్రజాశక్తి-వన్‌టౌన్: బలహీన వర్గాలకు రాజ్యాధికారం జనసేన పార్టీతోనే సాధ్యమని జనసేన నగర అధ్యక్షులు, రాష్ట్ర అధికార ప్రతినిధ పోతిన వెంకట మహేష్ తెలిపారు.

ఆదివారం చిట్టినగర్ కామాక్షి విశ్వబ్రాహ్మణ కళ్యాణ మండపంలో పశ్చిమ నియోజకవర్గ బీసీ సామాజిక వర్గాల ప్రతినిధుల రౌండ్ టేబుల్ సమావేశం పశ్చిమ నియోజకవర్గ యువ బీసీ ప్రతినిధుల ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా పలువురు బీసీ నాయకులు మాట్లాడుతూ బీసీలను ఓటు బ్యాంకుగా చూస్తూ అధికారానికి దూరం చేస్తున్నారని, సీఎం జగన్ బీసీలతో ఓట్లు వేయించుకొని అధికారంలోకి వచ్చి బీసీలపై సవతి ప్రేమ చూపిస్తున్నారని మండిపడ్డారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీల రిజర్వేషన్లను 34 శాతం నుంచి 24 శాతానికి తగ్గించారని తెలిపారు. బిసి కార్పొరేషన్ల వల్ల ఉపయోగం లేదన్నారు. మహేష్ మాట్లాడుతూ బీసీల అభివద్ధి సంక్షేమం కోసం పవన్ కళ్యాణ్ నిత్యం కషి చేస్తున్నారని బీసీలకు అండగా నిలబడతారని బీసీ సమస్యలపై బలమైన గొంతుక వినిపిస్తున్నారని, చేనేతలకు బ్రాండ్ అంబాసిడర్‌గా ఉన్నది కేవలం పవన్ కళ్యాణ్ మాత్రమే అన్నారు. ఈ కార్యక్రమంలో బొట్ట సాయికుమార్, బొబ్బిలి దుర్గారావు యాదవ విష్ణువర్ధన్, బి ఆరెకటిక, చెరుకూరి ప్రసాద్, బి పద్మశాలి, బత్తుల వెంకటేష్‌బి వడ్డెర, తిరునగరి మురళీకష్ణ, చాత్రాద శ్రీవైష్ణవ, మద్దిల కనకారావు, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

యుపిఎస్‌సి ఉచిత కోచింగ్‌కు అర్హత పరీక్ష

ప్రజాశక్తి-ఎడ్యుకేషన్

ఆల్ మునీర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన యుపిఎస్‌సి ఉచిత కోచింగ్ అర్హత పరీక్షకు విద్యార్థుల వద్ద నుండి పెద్ద స్థాయిలో స్పందన లభించిందని ఫౌండేషన్ చైర్మన్ షేక్ మునీర్ అహ్మద్ అన్నారు. లబ్బీపేటలోని దర్సగా ఇస్లామి హైస్కూల్ నందు ఆల్ మునీర్ ఫౌండేషన్, అతియా ఫౌండేషన్ న్యూఢిల్లీ సహకారంతో ఆదివారం అర్హత పరీక్షను నిర్వహించినట్లు తెలిపారు. ఈపరీక్షలో జిల్లా నుండి కాక చుట్టు ప్రక్కల జిల్లాల నుండి పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారని తెలియచేశారు. సుమారు 158 మంది విద్యార్థినీ, విద్యార్థులు పరీక్ష రాశారని తెలిపారు. వ్రాత పరీక్షలో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులకు ఉచితంగా శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. శిక్షణతో పాటు వసతి, భోజన సదుపాయం కూడా కల్పించపనున్నట్లు తెలిపారు. విద్య ద్వారానే సమాజం అభివృద్ధి చెందుతుందని ఇందులో భాగంగానే తమ సంస్థ విద్యకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తుందని, ప్రతి ఏటా యుపిఎస్‌సిలో ఉచితంగా శిక్షణ ఇచ్చేందుకు అర్హత పరీక్షను

నిర్వహిస్తామని ఈఏడాది నిర్వహించిన పరీక్షకు మంచి స్పందన లభించడం ఆనందంఆ ఉందన్నారు. పరీక్ష నిర్వహణలో స్కూల్ ప్రిన్సిపాల్ గౌస్ భాషా, అధ్యాపకులు ఎం.వెంకటేశ్వరరావు, సి.హెచ్. వెంకటేశ్వరరావు, బి. మాలకొండారెడ్డి, బి. పద్మ పాల్గొని పరీక్షను నిర్వహించారని తెలిపారు.

విద్యార్థుల్లో సృజనాత్మక పెంపొందించడమే లక్ష్యం

ప్రజాశక్తి-ఎడ్యుకేషన్, గన్నవరం

విద్యార్థుల్లో సృజనాత్మక ఆలోచనలను పెంపొందించడానికి ఉషారామా ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ అండ్ టెక్నాలజీ కళాశాల చేస్తున్న కృషి అభినందనీయం అని ఆర్సిఈ డిఆర్డిఓ శాస్త్రవేత్త డాక్టర్ పి.అనిల్‌కుమార్ అన్నారు. తేలప్రోలు ఉషా రామ ఇంజనీరింగ్ కళాశాలలో ఆదివారం చెన్నై స్పేస్ కిడ్జి సహకారంతో స్థానిక విద్యార్థులచే రూపొందించబడిన ఉషారామ బెలూన్ శాటిలైట్ ప్రయోగం విజయవంతమైంది. ఈ సందర్భంగా అనిల్‌కుమార్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్లో మొట్టమొదటిసారిగా ఇంజనీరింగ్ విద్యార్థులు తమ సొంత ఆలోచనలతో తుది రూపం ఇచ్చి బెలూన్ శాటిలైట్ను తయారుచేసి ప్రయోగించడం శుభ పరిణామం అన్నారు. విద్యార్థులు చదువుతో పాటు వారి కొత్త ఆలోచనలు పదును పెట్టి సమాజానికి ఉపయోగపడే నూతన ఆవిష్కరణలను ఆవిష్కరించాలని ఆకాంక్షించారు. ఏపీ ఫైబర్ నెట్ చైర్మన్ పి గౌతంరెడ్డి మాట్లాడుతూ విద్యార్థులకు విద్యతో పాటు అంతరిక్షంలో జరిగే పరిణామాలను ఎప్పటికప్పుడు తెలుసుకోవడానికి నిర్వహించే ప్రయోగాలు యువతకు ఎంతగానో ఉపయోగపడతాయని అన్నారు. ప్రిన్సిపాల్ జివికెఎస్వి ప్రసాద్ మాట్లాడుతూ తమ విద్యార్థులు భావి భారత సైన్సిస్టులుగా సమాజానికి ఉపయోగపడేలా తీర్చిదిద్దటమే తమ లక్ష్యం అని అన్నారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా చేసిన తమ విద్యార్థులను, ఉపాధ్యాయులను ఉషారామ ఇంజనీరింగ్ కళాశాల చైర్మన్ సుంకర రాంబ్రహ్మం అభినందించారు.

ముగిసిన అండర్-9 చెస్ పోటీలు

ప్రజాశక్తి-హెల్త్ యూనివర్శిటీ: నగరంలోని చిట్టూరి హైస్కూల్లో గత మూడు రోజులుగా జరుగుతున్న రాష్ట్రస్థాయి అండర్-9 బాలబాలికల చదరంగ పోటీలు ఆదివారం నాటితో ఉత్సాహభరితంగా ముగిశాయి. ఆదివారం సాయంత్రం జరిగిన ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిధిగా ఆంధ్ర చెస్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శిలు కె.వి.వి. శర్మ, ఎస్.భీమారావు పాల్గొన్నారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ చెస్ నేర్చుకోవాలని దీని ద్వారా అన్ని రంగాల్లో ప్రతిభావంతులుగా తయారవుతారన్నారు. అనంతరం విజేతల వివరాలను నిర్వాహకులు ప్రకటించారు. ఎన్‌టిఆర్ జిల్లాకు చెందని పంచుమర్తి బాశన 7 పాయింట్లకుగాను ఆరు పాయింట్లు సాధించి ప్రథమ స్థానం, ఇదే జిల్లాకు చెందిన నారాయణ రిషిత ఆరు పాయింట్లు సాధించి ద్వితీయ స్థానం సాధించింది. బాలుర విభాగంలో కాకినాడకు చెందిన వనం జయప్రకాష్ 6.5 పాయింట్లుతో ప్రథమ స్థానం, కాండ్రు శౌర్య ఆరు పాయింట్లతో ద్వితీయ స్థానం సాధించారు. విజేతలు జార్ఖండ్ రాష్ట్రంలో జరుగన్ను జాతీయ స్థాయి పోటీలకు ఆంధ్రప్రదేశ్ జట్టు తరపున పాల్గొంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా చెస్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శి ఎం.డి. అక్బర్‌భాషా, మందుల రాజీవ్ పాల్గొన్నారు.

సంగీతంలో శిక్షణ

ప్రజాశక్తి-విజయవాడ

స్థానిక గవర్నర్‌పేటలోని ఠాగూర్ స్మారక గ్రంథాలయంలో చదవటం మాకిష్టం కార్యక్రమం ఆదివారం జరిగింది. ఇందులో భాగంగా సంగీతంలో మాధురి టీచర్ శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఒత్తిడిని దూరం చేయటంలో సంగీతం మంచి ఎంపికని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ అధికారిణి కె.రమాదేవి, సిబ్బంది కుమార్, గోపాలరావు, దుర్గాంబ పాల్గొన్నారు.

హిమాలయ విస్తృత క్యాంపెయిన్

ప్రజాశక్తి-విజయవాడ అర్బన్

శిశు సంరక్షణ, శ్రేయస్సు విభాగంలో ప్రసిద్ధి చెందిన బ్రాండ్ హిమాలయ బేబీకేర్ పట్ల అవగాహన కల్పించేందుకు విస్తృతస్థాయిలో క్యాంపెయిన్ నిర్వహిస్తున్నట్లు సంస్థ బిజినెస్ హెడ్ ఎన్.వి.చక్రవర్తి ఒక ప్రకటనలో తెలిపారు. హిమాలయ బేబీకేర్ వినియోగించడం వల్ల ఎటువంటి లాభాలు ఉంటాయో తెలియచేయడంతో పాటు తండ్రి ప్రేమ, త్యాగాలు, పోరాటాలు చూపిస్తూ నాన్నంటే ఏమిటో చెప్పే సారాంశాన్ని అందంగా చిత్రీకరించిన వీడియో ద్వారా క్యాంపెయిన్‌ను నిర్వహిస్తున్నామని తెలిపారు. రానున్న కాలంలో హిమాలయ సంస్థ మరిన్ని ఉత్పత్తులను క్యాంపెయిన్ ద్వారా ప్రజలకు చేరువ చేయనున్నట్లు తెలిపారు.

200 మందికి కంటి వైద్య పరీక్షలు

ప్రజాశక్తి-వన్‌టౌన్

స్థానిక నైజాంగేట్ సెంటర్లోని శ్రీ విద్యాంజలి హైస్కూల్లో ఆదివారం ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. సంధ్య కంటి ఆసుపత్రి వైద్యులు పాల్గొని కంటి వైద్య పరీక్షలు నిర్వహించారు. ఆదివారం ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకూ దాదాపు 200 మంది వైద్య సేవలు వినియోగించుకున్నట్లు శ్రీ విద్యాంజలి ప్రిన్సిపాల్ పుప్పాల శ్రీనివాసరావు తెలిపారు. ఈ వైద్య శిబిరంలో డా. అశోక్, టెక్నిషియన్ కె. భూషణం, ఎం.రాజేష్, శివ, హాస్పిటల్ సిబ్బంది వైద్య సేవలందించారు. ఈ కార్యక్రమంలో భారత్ స్కూల్ వై, బాబూరావు, లీడ్ వెల్ స్కూల్ డైరెక్టర్ సునీల్ కుమార్, జ్యోస్న్న, షాలిని, ఖమర్ జహన్, కల్పన తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి
ప్రతి అక్షరం... ప్రజల పక్షం

పుట్టినరోజు, వివాహ వేడుక, పదవీ విరమణ, జయంతి, వర్ధంతి, శ్రద్ధాంజలి మరియు లీగల్ మొదలగు అన్నిరకాల ప్రకటనలకై...

మీ బంధు మిత్రులకు తక్కువ సమయంలో సమాచారం తెలపాలంటే తక్కువ ఖర్చుతో ప్రకటనలకై మీ సమీపంలోని ప్రజాశక్తి కార్యాలయంలో గానీ లేదా క్రింది నెంబర్‌కు గానీ సంప్రదించగలరు.
సెల్ నెం: 94900 99530, 94900 99218

విజ్ఞప్తి
స్థానిక వార్తలతో పాటు, జాతీయ, అంతర్జాతీయ వార్తలు, విశ్లేషణల సమాహారం... ప్రజాశక్తి. చందా దారులుగా చేరండి.
94900 99218, 9490099530 నెంబర్లను సంప్రదించండి.